Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue) : 269 పేజీలు (Pages) : 8 వెల : రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

మంగళవారం, 9 - 6 - 2026

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com NI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం : 2015

## ఐదు కీలక నిర్ణయాలు తీసుకున్న ఇండియా కూటమి నేతలు




**న్యూఢిల్లీ:** ఇండియా బ్లాక్ పార్టీలు దేశ రాజధానిలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో సమావేశమైన సంగతి తెలిసిందే. సోమవారం కూటమిలోని అన్ని పార్టీల నేతలంతా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజకీయ, ఆర్థిక, సామాజిక, విదేశాంగ విధానం వంటి అంశాలపై ప్రధానంగా చర్చించారు. అనంతరం ఐదు కీలక నిర్ణయాలను ఇండియా కూటమి నేతలు ప్రకటించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే ఐదు నిర్ణయాలకు సంబంధించిన కీలక విషయాలను వెల్లడించారు. ఎస్ఐఆర్, నీట్–సీబీఎస్ఈ పరీక్షల వివాదం, నిరుద్యోగం, ధరల పెరుగుదల, రైతుల కష్టాలు, అణగారిన వర్గాల సమస్యల వంటి అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే ఇండియా కూటమి తదుపరి సమావేశం తేదీని ఖరారు చేసినట్లు తెలిపారు.

**ఇండియా కూటమి ఐదు కీలక నిర్ణయాలు..**

ఎస్ఐఆర్, ఓట్ల లూటీ, ఎన్నికల అక్రమాలపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాయాలని ఇండియా కూటమి నేతలు నిర్ణయించారు. నీట్, సీబీఎస్ఈ విద్యార్థులకు జరిగిన అన్యాయానికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని ఏకగ్రీవ తీర్మానం చేశారు. దేశ ఆర్థిక పరిస్థితి, నిరుద్యోగం, ధరల పెరుగుదల, రైతులు సహా ఇతర సమస్యలపై చర్చకు అఖిలపక్షం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి రెండు నెలలకోసారి ఇండియా కూటమి భేటీ కావాలని నిర్ణయం తీసుకున్నారు. ఇండియా కూటమి తదుపరి సమావేశాన్ని ఆగస్టు 8న హైదరాబాద్‌లో నిర్వహించాలని తీర్మానించారు. పార్లమెంట్ సమావేశాల సమయంలో ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే కార్యాలయంలో కూటమి ఎంపీలు ప్రతిరోజూ ఉదయం సమావేశమై కార్యాచరణపై చర్చించాలని నిర్ణయం తీసుకున్నారు.

**సమావేశానికి హాజరైన నేతలు..**

ఈ సమావేశానికి కాంగ్రెస్ నుంచి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, తృణమూల్ కాంగ్రెస్ నుంచి మమతా బెనర్జీ, సమాజ్‌వాదీ పార్టీ నుంచి అఖిలేశ్ యాదవ్, ఆర్‌జేడీ నుంచి తేజస్వి యాదవ్ హాజరయ్యారు. అలాగే నేషనల్ కాన్ఫరెన్స్ నుంచి ఒమర్ అబ్దుల్లా, పీడీపీ నుంచి మెహబూబా ముఫ్తీలతో పాటు వామపక్ష నాయకులు పాల్గొన్నారు. మరోవైపు ఎన్‌సీపీ (ఎస్‌పీ) నాయకురాలు సుప్రియా సూలే, సీపీఐ(ఎం)కి చెందిన జాన్ బ్రిట్టాస్, సీపీఐకి చెందిన డి.రాజా, మరికొన్ని చిన్న పార్టీల నాయకులూ ఈ చర్చల్లో పాల్గొన్నారు. శివసేన–యూబీటీకి చెందిన ఉద్ధవ్ ఠాక్రే, జేఎంఎంకు చెందిన హేమంత్ సోరెన్ వర్చువల్‌గా హాజరయ్యారు.

## ప్రధాని మోదీ నేతృత్వంలో ఎన్డీఏ సమావేశం.. హాజరు కానున్న చంద్రబాబు, పవన్



**అమరావతి, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మంగళవారం ఢిల్లీకి వెళ్లనున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన జూన్ 10వ తేదీన నిర్వహించనున్న ఎన్డీఏ ముఖ్యమంత్రులు, ఉప ముఖ్య మంత్రుల సమావేశంలో వీరు పాల్గొననున్నారు. మోదీ ప్రభుత్వం కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో ఈ సమావేశానికి ప్రాధాన్యం ఏర్పడింది. దేశవ్యాప్తంగా ఎన్డీఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులు హాజరు కానుండగా, కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు, రాష్ట్రాలతో సమన్వయం వంటి అంశాలపై చర్చ జరిగే అవకాశం ఉంది. అదేవిధంగా, త్వరలో జరగబోయే కేంద్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ అంశం కూడా ఈ సమావేశంలో ప్రస్తావనకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఎన్డీఏ భాగస్వామ్య పార్టీల పాత్ర, భవిష్యత్తు రాజకీయ వ్యూహాలు, రాష్ట్రాల అభివృద్ధి ప్రణాళికలపై కూడా చర్చలు జరగవచ్చని సమాచారం. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన కీలక అంశాలు, రాష్ట్ర అభివృద్ధి ప్రాజెక్టులు, కేంద్ర సహాయ నిధులు, పెండింగ్‌లో ఉన్న విభజన హామీలపై సీఎం చంద్రబాబు కేంద్ర నాయకత్వంతో చర్చించే అవకాశం ఉంది.

## విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ప్రమాదం.. పలువురి మృతి



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** విశాఖ స్టీల్ ప్లాంట్‌లో సోమవారం భారీ ప్రమాదం జరిగింది. ప్లాంట్‌లోని స్టీల్ మెల్టింగ్ షాప్–1 పరిధిలోని సీసీడీ విభాగంలో విధులు నిర్వహిస్తున్న సమ యంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ల్యాడల్‌లో ఉన్న ద్రవ లోహం అకస్మాత్తుగా కిందపడటంతో అక్కడ పనిచేస్తున్న కార్మికులు ప్రమాదానికి గురయ్యారు. ఈ ఘటనలో పలువురు కార్మికులు తీవ్రంగా గాయపడినట్లు తెలుస్తుండగా, కొందరు మృతి చెందినట్లు సమాచారం. అయితే మరణాల సంఖ్యపై ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి ప్రకటన వెలువడలేదు. ప్రమాదం జరిగిన వెంటనే ప్లాంట్ యాజమాన్యం అత్యవసర భద్రతా చర్యలు చేపట్టింది. గాయపడిన కార్మికులను వెంటనే సమీప ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనతో ప్లాంట్‌లో ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. ఈ ప్రమాదానికి గల కారణాలపై అధికారులు విచారణ ప్రారంభించారు. ల్యాడల్‌లోని ద్రవ లోహం ఎందుకు కిందపడింది?, సాంకేతిక లోపమా? లేక భద్రతా ప్రమాణాల్లో ఏవైనా నిర్లక్ష్యం జరిగిందా? అనే కోణాల్లో అధికారులు దర్యాప్తు చేపట్టారు. సంఘటన స్థలాన్ని ఉన్నతాధికారులు పరిశీలించి పూర్తి వివరాలు సేకరిస్తున్నారు. అధికారిక నివేదిక వచ్చిన తర్వాతే గాయపడిన వారి సంఖ్య, మరణాల వివరాలు, ప్రమాదానికి గల అసలు కారణాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

## విశ్రాంత ఆర్చ్‌బిషప్ డాక్టర్ ప్రకాశ మల్లవరపు మృతి.. నారా లోకేశ సంతాపం



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** విశాఖపట్నం విశ్రాంత ఆర్చ్‌బిషప్ మోస్ట్ రెవ. డాక్టర్ ప్రకాశ్ మల్లవరపు మృతిపై.. ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సంతాపం వ్యక్తం చేశారు. డాక్టర్ ప్రకాశ్ మల్లవరపు తుదిశ్వాస విడవడం ఎంతో బాధాకరమని లోకేశ్ పేర్కొన్నారు. విద్యావంతుడిగా, ఆధ్యాత్మికవేత్తగా ఆయన తన జీవితాన్ని క్రైస్తవ సమాజ సేవకు అంకితం చేశారని కొనియాడారు. విజయవాడ బిషప్‌గా, కడప బిషప్‌గా, ఏలూరు డయాసిస్ అపోస్టోలిక్ అడ్మినిస్ట్రేటర్‌గా, విశాఖపట్నం మెట్రోపాలిటన్ ఆర్చ్‌బిషప్‌గా, శ్రీకాకుళం అపోస్టోలిక్ అడ్మినిస్ట్రేటర్‌గా డాక్టర్ ప్రకాశ్ మల్లవరపు విశిష్ట సేవలు అందించారని స్మరించుకున్నారు. ఆయన సేవలు కేవలం చర్చి పరిమితుల్లోనే కాకుండా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు స్ఫూర్తిగా నిలిచాయని నారా లోకేశ్ పేర్కొన్నారు. ఆదర్శవంతమైన జీవనశైలి, వినయం, ప్రేమాభిమానాలతో పేదల సంక్షేమానికి కృషి చేసిన బిషప్‌గా ఆయన చిరస్మరణీయులుగా నిలిచిపోతారని లోకేశ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రకాశ్ మల్లవరపు ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ నివాళులు అర్పించారు నారా లోకేశ్.

## 'నిన్ను, నీ కుటుంబాన్ని చంపేస్తా'.. ఎమ్మెల్యే బోడె ప్రసాద్‌కు బెదిరింపు కాల్స్



**కృష్ణా జిల్లా, (రాజధాని వార్తలు):** పెనమలూరు శాసనసభ్యులు బోడె ప్రసాద్‌కు బెదిరింపు కాల్స్ రావడం కలకలం రేపుతోంది. '+447773212073 నంబర్ నుంచి నా పేరు మాలపాటి భాస్కర్ రెడ్డి అని చెప్పి గతంలో నన్ను జైలుకు పంపించావు కదా.. నిన్ను, నీ కుటుంబాన్ని చంపేస్తాను.. నువ్వు ప్రాణాలతో బయట ఎలా తిరుగుతావో చూస్తాను' అంటూ అసభ్య పదజాలంతో దూషిస్తూ ఫోన్ చేసి బెదిరించినట్టు పోలీసులకు ఎమ్మెల్యే ఫిర్యాదు చేశారు. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్, సీజేఐ వెంకట రమణ సహా పలువురు టీడీపీ వారిపై అసభ్యకర పోస్టులు పెట్టినందుకు మాలపాటి భాస్కర్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. అనంతరం భాస్కర్ రెడ్డి మాలపాటి అనే ఫేస్‌బుక్ అకౌంట్ నుంచి తనపై అసభ్యకరమైన పోస్టులు పెట్టినట్టు పోలీసులకు ఎమ్మెల్యే చెప్పారు. తాజాగా తనకు ఫోన్ చేసి బెదిరిస్తున్నారంటూ ఎమ్మెల్యే బోడె ప్రసాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే స్వయంగా పెనమలూరు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి.. ఫోన్ చేసి బెదిరిస్తున్న సదరు వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.


## ఏపీలో వికాస పాలన.. అన్ని హామీలను నెరవేరుస్తున్నాం : మంత్రి బీసీ జానార్ధన్ రెడ్డి



**నంద్యాల, (రాజధాని వార్తలు):** గొడ్డలి పార్టీ విధ్వంసంతో గత ఐదేళ్లు రాక్షస పాలన సాగిందని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. నేడు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో వికాస పాలన సాగుతోందన్నారు. ప్రజలు అరాచక పాలన చూసి, కూటమి ప్రభుత్వానికి 164 సీట్లు కట్టబెట్టారని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి అన్ని హామీలను నెరవేరుస్తున్నామన్నారు. గత పాలకులు రాష్ట్రాన్ని అనాధగా మారిస్తే... నేడు స్వర్ణాంధ్రగా తీర్చిదిద్దుతున్నా మని చెప్పారు. సూపర్ సిక్స్ అమలు సాధ్యం కాదని ప్రతిపక్షాలు అంటే అమలు చేసి చూపించామన్నారు. పెన్షన్ రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచామని.. స్త్రీ శక్తి పథకంతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నామని అన్నారు. గతంలో తల్లికి వందనం పథకం ఇద్దరు పిల్లలకు ఇస్తామని మోసం చేశారని.. నేడు ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి తల్లికి వందనం అందజేస్తున్నామని మంత్రి తెలిపారు. రైతులందరికీ అన్నదాత సుఖీభవ అందజేస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో పంచాయతీరాజ్ శాఖను పూర్తిగా నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. గ్రామాల్లో కనీసం తట్టెడు మట్టి పోసిన పాపాన పోలేదన్నారు. గ్రామాల్లో దాదాపు 4 వేల కిలోమీటర్ల సీసీ రహదారులను నిర్మించామని తెలిపారు. గతంలో తలెత్తుకు తిరిగే ఆర్ & బి శాఖను తల దించుకునేలా చేశారని విమర్శించారు. 6 నెలల్లో 27 వేల కిలోమీటర్ల రహదారులను గుంతల రహితంగా తీర్చిదిద్దామని తెలిపారు. రూ.3 వేల కోట్లతో రహదారులను అభివృద్ధి చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో పోర్టులు, ఎయిర్ పోర్టుల అభివృద్ధిని పట్టించుకున్న పాపాన పోలేదని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో సీఎం చంద్రబాబు అధికారం చేపట్టిన తర్వాత తిరిగి వాటిని పట్టాలెక్కించారన్నారు. 16 వేల డీఎస్సీ ఉద్యోగాలు ఇస్తే కరపత్రికను అడ్డం పెట్టుకుని విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. టీచర్ ఉద్యోగాలు పొందిన వారి మనోభావాలు దెబ్బ తినేలాగా, వారి కృషిని అవమానించేలా వైసీపీ వ్యవహార శైలి ఉందని వ్యాఖ్యానించారు. గతానికి, నేటికి.. సంక్షేమ – అభివృద్ధి విషయంలో చర్చకు సిద్ధమని స్పష్టం చేశారు. కేవలం ఒక కరపత్రిక, ఒక ఛానల్‌ను అడ్డుపెట్టుకుని దుష్ప్రచారం చేస్తే ప్రజలు నమ్మరన్నారు. 'గతంలో ఎవడబ్బ సొమ్ము అనుకుని పట్టాదారు పాస్ పుస్తకాలపై మీ ఫొటో వేయించుకున్నారు. మీ నాన్న ఆస్తుల.. మీ తాత రాజారెడ్డి ఆస్తుల.. ఎవరి ఆస్తులని ఫొటోలు వేసుకున్నారు?' అని మంత్రి ప్రశ్నించారు. నేడు కూటమి ప్రభుత్వంలో రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలను పారదర్శకంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వంలో పోలవరం పక్కనపెట్టారని.. అమరావతిని నిండా ముంచేశారని దుయ్యబట్టారు. రాయలసీమలో గోరకల్లు లిఫ్ట్ ఇరిగేషన్‌కు నిధులు కేటాయించి కూటమి ప్రభుత్వం తమ చిత్తశుద్ధిని చాటుకుందన్నారు. అలగునూరు ప్రాజెక్టు కూడా తామే పూర్తి చేస్తామని హామీ ఇస్తున్నామన్నారు. నేడు 'సర్' విషయంలో ప్రజలు, ఓటర్లు, పార్టీ నేతలు, కార్యకర్తలు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చాలామంది ఓట్లు తీసేందుకు, దొంగ ఓట్ల నమోదుకు వైసీపీ నేతలు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. నంద్యాల జిల్లా అభివృద్ధికి ఆర్థిక శాఖ మంత్రి అన్ని విధాలుగా సహకరిస్తున్నారని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ జెండా రెపరెపలాడాలని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు.

## జెన్ జీ కౌంటర్

**కాంట్రాక్ట్/అవుట్‌సోర్సింగ్ తాత్కాలిక ఉద్యోగాలు: రాజకీయ నాయకుల మరియు బంధువులకే సొంతం!**



# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం – పారదర్శక పరిపాలనే మా లక్ష్యం

## - సాంకేతిక సంస్కరణలతో దేశానికే ఆదర్శంగా ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లైస్ శాఖ : రాష్ట్ర ఆహార & పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

**అమరావతి, (రాజధాని వార్తలు):** రాష్ట్రంలో రైతు సంక్షేమాన్ని కేంద్ర బిందువుగా తీసుకుని, పారదర్శకత, సాంకేతికత, వేగవంతమైన సేవల సమన్వయంతో సివిల్ సప్లైస్ శాఖ గత రెండు సంవత్సరాల్లో చారిత్రాత్మక సంస్కరణలను అమలు చేసి దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలిచిందని రాష్ట్ర ఆహార & పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. రైతు ఎక్కడా ఇబ్బందులు పడకుండా, ధాన్యం కొనుగోళ్లలో సంపూర్ణ పారదర్శకత, తక్షణ చెల్లింపులు, మధ్యవర్తుల నిర్మూలన, వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. సోమవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి మార్గదర్శకత్వంలో, ప్రజాప్రతినిధులు, జిల్లా యంత్రాంగం, కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ అధికారులు, రైతు సహాయక కేంద్రాల సిబ్బంది, వ్యవసాయ శాఖ, పౌర సరఫరాల శాఖ మరియు అనుబంధ శాఖల సమన్వయంతో ఈ విజయాలు సాధ్యమయ్యాయని తెలిపారు.

**రైతుకు ప్రథమ ప్రాధాన్యత...**

రైతు కష్టపడి పండించిన ప్రతి గింజకు గౌరవం దక్కేలా, ధాన్యం విక్రయంలో ఎటువంటి అవాంతరాలు లేకుండా ప్రభుత్వం సమగ్ర చర్యలు చేపట్టిందన్నారు. రైతు సంక్షేమాన్ని కేంద్రబిందువుగా తీసుకుని, పారదర్శకత, వేగవంతమైన చెల్లింపులు, సాంకేతిక ఆధారిత సేవలతో దేశంలోనే ఆదర్శవంతమైన ధాన్యం కొనుగోలు విధానాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఖరీఫ్, రబీ సీజన్లలో కలిపి రాష్ట్రవ్యాప్తంగా 17.97 లక్షల మంది రైతుల నుండి 1.29 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడం జరిగిందని తెలిపారు. గత రెండు సంవత్సరాల్లో సుమారు రూ.30,361 కోట్ల విలువైన ధాన్యం కొనుగోళ్లు నిర్వహించి, రైతులకు సకాలంలో చెల్లింపులు చేయడం జరిగిందన్నారు. రైతులకు చెల్లింపుల విషయంలో అత్యంత వేగవంతమైన విధానాన్ని అమలు చేస్తూ, 90 శాతం చెల్లింపులు 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో జమ చేయగా, మిగిలిన చెల్లింపులు కూడా 48 గంటలు దాటకుండా పూర్తిచేసినట్లు పేర్కొన్నారు. రైతులు ఎక్కడా ఇబ్బందులు పడకుండా, చెల్లింపుల్లో జాప్యం లేకుండా, పూర్తి పారదర్శకతతో ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన స్పష్టం చేశారు.

**సాంకేతిక సంస్కరణలు -- దేశంలోనే తొలిసారి వాట్సాప్ ద్వారా ధాన్యం విక్రయం:**

రైతులకు మరింత సులభమైన, పారదర్శకమైన సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం సాంకేతికతను సమర్థవంతంగా వినియోగిస్తూ దేశంలోనే తొలిసారిగా వాట్సాప్ ఆధారిత ధాన్యం నమోదు మరియు విక్రయ విధానాన్ని అమలు చేసినట్లు తెలిపారు. ఈ వినూత్న వ్యవస్థ ద్వారా రైతులు ఎటువంటి మధ్యవర్తుల అవసరం లేకుండా నేరుగా తమ ధాన్యాన్ని నమోదు చేసి విక్రయించే అవకాశం పొందుతున్నారన్నారు. ఇప్పటికే 40 వేల మందికి పైగా రైతులు ఈ విధానాన్ని వినియోగించుకుని సుమారు 3.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని నేరుగా సివిల్ సప్లైస్ కార్పొరేషన్‌కు విక్రయించినట్లు ఆయన తెలిపారు. ఈ సంస్కరణ ద్వారా మధ్యవర్తుల జోక్యం గణనీయంగా తగ్గడమే కాకుండా, రైతులకు పారదర్శక వ్యవస్థలో నేరుగా లాభం చేకూరిందని ఆయన పేర్కొన్నారు.

**వర్షాలు - తుఫానుల సమయంలో రైతులకు రక్షణ:**



వర్షాకాలంలో ధాన్యం తడవకుండా కాపాడేందుకు దేశంలోనే తొలిసారిగా చిన్న, సన్నకారు రైతులకు రూ.50 కోట్లు విలువైన టార్పాలిన్లు ఉచిత పంపిణీ చేసినట్లు మంత్రి తెలిపారు. తుఫానులకు గురయ్యే ప్రాంతాలను ముందుగానే గుర్తించి రైతు సహాయక కేంద్రాల ద్వారా ఈ సేవలు అందించామని పేర్కొన్నారు.

**"దీపం-2" పథకం - కోట్లాది కుటుంబాలకు ఉచిత గ్యాస్ సిలిండర్ల లబ్ధి:**

"దీపం-2" పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా అర్హులైన కుటుంబాలకు సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తూ ప్రజలకు ఇచ్చిన హామీని సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. రాష్ట్రంలోని 1.08 కోట్ల గ్యాస్ కనెక్షన్లను లక్ష్యంగా తీసుకుని అమలు చేస్తున్న ఈ కార్యక్రమం ద్వారా కుటుంబాలపై గ్యాస్ వ్యయభారం తగ్గించి, సాధారణ ప్రజలకు ఆర్థిక ఊరటనందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ పథకం కింద ఇప్పటివరకు పలు విడతల్లో భారీ స్థాయిలో సబ్సిడీని నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసినట్లు వెల్లడించారు. మొదటి విడతలో 97.36 లక్షల సిలిండర్లకు రూ.764 కోట్ల సబ్సిడీ, రెండో విడతలో 93.83 లక్షల సిలిండర్లకు రూ.777 కోట్లు, మూడో విడతలో 94.81 లక్షల సిలిండర్లకు రూ.791 కోట్లు, నాలుగో విడతలో 92.28 లక్షల సిలిండర్లకు రూ.760 కోట్ల రాయితీ నేరుగా ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. ఐదో విడత అమలుకు ఇప్పటికే ఆయిల్ మార్కెటింగ్ సంస్థలకు రూ.300 కోట్లు అడ్వాన్సుగా విడుదల చేసినట్లు ఆయన తెలిపారు. దేశంలోనే అత్యంత విస్తృత స్థాయిలో అమలవుతున్న సంక్షేమ పథకాలలో "దీపం-2" ఒకటిగా నిలిచి, కోట్లాది కుటుంబాలకు ప్రత్యక్ష ఆర్థిక లబ్ధి చేకూరుస్తోందని మంత్రి తెలిపారు.

**స్మార్ట్ రేషన్ కార్డులు - వినూత్న డిజిటల్ సంస్కరణ:**

ప్రజలకు మరింత పారదర్శకమైన, సులభమైన మరియు సాంకేతిక ఆధారిత సేవలు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం వినూత్న డిజిటల్ సంస్కరణగా క్యూఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ రేషన్ కార్డులను ప్రవేశపెట్టిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1.49 కోట్ల కుటుంబాలకు ఈ స్మార్ట్ కార్డులు అందజేసినట్లు తెలిపారు. One Nation - One Ration Card విధానంలో భాగంగా రాష్ట్రంలోని ఏ రేషన్ దుకాణంలోనైనా లబ్ధిదారులు తమకు కేటాయించిన సరుకులను పొందే విధంగా ఈ వ్యవస్థను రూపొందించినట్లు పేర్కొన్నారు. కుటుంబ సభ్యుల వివరాలను డిజిటల్ రూపంలో సమగ్రంగా పొందుపరిచిన ఈ కార్డులు ఏటీఎం కార్డు తరహాలో సులభ వినియోగానికి అనుకూలంగా ఉండటంతో పాటు, రేషన్ పంపిణీలో పారదర్శకతను మరింత పెంచాయని తెలిపారు. సాంకేతికతను ప్రజా సంక్షేమంతో అనుసంధానిస్తూ, దళారుల జోక్యానికి అవకాశం లేకుండా, నిజమైన లబ్ధిదారులకు సేవలు చేరే విధంగా అమలు చేస్తున్న ఈ స్మార్ట్ రేషన్ కార్డులు దేశంలోనే ఒక ఆదర్శవంతమైన సంస్కరణగా నిలిచిందని ఆయన తెలిపారు.

**వృద్ధులు - దివ్యాంగులకు ఇంటి వద్దకే రేషన్ సేవ:**

సామాజిక భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ, దేశంలోనే తొలిసారిగా వృద్ధులు మరియు దివ్యాంగులకు ఇంటి వద్దకే రేషన్ సరఫరా చేసే వినూత్న కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 16.88 లక్షల మంది వృద్ధులు, దివ్యాంగులకు ఈ సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. లబ్ధిదారులు రేషన్ దుకాణాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, రేషన్ డీలర్లు E-POS పరికరాలతో నేరుగా వారి ఇళ్ల వద్దకు వెళ్లి బయోమెట్రిక్ ధృవీకరణ అనంతరం సరుకులు అందిస్తున్నారని పేర్కొన్నారు. ఈ విధానం ద్వారా వృద్ధులు, దివ్యాంగులు ఎదుర్కొనే ఇబ్బందులు గణనీయంగా తగ్గడమే కాకుండా, సంక్షేమ సేవలను మరింత గౌరవప్రదంగా, సులభంగా అందించే దిశగా ప్రభుత్వం ముందడుగు వేసిందని తెలిపారు. సాంకేతికతను మానవీయ దృక్పథంతో అనుసంధానిస్తూ అమలు చేస్తున్న ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలిచిందని తెలిపారు.

**సూపర్ ఫైన్ రైస్ - విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం:**

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మరింత నాణ్యమైన ఆహారం అందించాలనే లక్ష్యంతో డొక్కా సీతమ్మ పేరుతో సూపర్ ఫైన్ రైస్‌తో మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. ఈ వినూత్న నిర్ణయం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు మరియు సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న లక్షలాది విద్యార్థులకు మెరుగైన నాణ్యత గల బియ్యం అందుతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని రైతుల వద్ద నుంచి సుమారు 2.25 లక్షల క్వింటాళ్ల సూపర్ ఫైన్ రైస్ సేకరించి, 25 కిలోల ప్యాకెట్ల రూపంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 41 వేల ప్రభుత్వ పాఠశాలలు మరియు 4 వేల సంక్షేమ హాస్టళ్లకు సరఫరా చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ బియ్యం సంచులపై రైతుల వివరాలను ముద్రించడం ద్వారా రైతుకు గౌరవం కల్పించడంతో పాటు, వ్యవసాయం మరియు విద్యా సంక్షేమాన్ని అనుసంధానించే ప్రత్యేక కార్యక్రమంగా దీన్ని రూపొందించినట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం, రైతులకు మెరుగైన మద్దతు అనే ద్వంద లక్ష్యాలతో అమలు చేస్తున్న ఈ కార్యక్రమం దేశంలోనే ఒక వినూత్న సంస్కరణగా నిలిచిందని ఆయన స్పష్టం చేశారు.

**పారదర్శకతలో ఆంధ్రప్రదేశ్‌కు జాతీయ గుర్తింపు :**

రేషన్ పంపిణీ వ్యవస్థలో పూర్తి పారదర్శకత, నిజమైన లబ్ధిదారుల గుర్తింపు మరియు సాంకేతిక ఆధారిత పరిపాలన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఖుఖ్జ ప్రక్రియలో ఆంధ్రప్రదేశ్ దేశవ్యాప్తంగా అగ్రస్థానంలో నిలిచిందని తెలిపారు. రాష్ట్రంలోని రేషన్ కార్డులలో 99.06 శాతం EKYC విజయవంతంగా పూర్తి చేసి, దేశంలోనే అత్యుత్తమ పనితీరు కనబరిచిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ గుర్తింపు పొందినట్లు వెల్లడించారు. ఈ ప్రక్రియ ద్వారా అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే సంక్షేమ పథకాల ప్రయోజనాలు చేరేలా చేయడమే కాకుండా, పారదర్శకత, బాధ్యతాయుత పరిపాలన మరియు డిజిటల్ సంస్కరణల అమలులో రాష్ట్ర ప్రభుత్వం మరో మైలురాయిని సాధించిందని పేర్కొన్నారు.

**అక్రమాలపై ఉక్కుపాదం - పారదర్శక పంపిణీ వ్యవస్థకు కట్టుదిట్టమైన చర్యలు:**

ప్రజలకు అందాల్సిన సంక్షేమ సరుకులు దారి మళ్లకుండా, పంపిణీ వ్యవస్థ పూర్తిగా పారదర్శకంగా కొనసాగేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు చేపడుతోందని తెలిపారు. అక్రమ రవాణా, నిల్వలు మరియు దుర్వినియోగంపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి రాష్ట్రవ్యాప్తంగా విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ చర్యల్లో భాగంగా ఇప్పటివరకు 5,354 కేసులు నమోదు చేయగా, 7,32,675 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ప్రజా ధనం దుర్వినియోగం కాకుండా, ప్రభుత్వం ఖర్చు చేస్తున్న ప్రతి రూపాయి నిజమైన లబ్ధిదారులకే చేరేలా నిరంతర పర్యవేక్షణ కొనసాగుతోందని స్పష్టం చేశారు. పారదర్శకత, బాధ్యతాయుత పరిపాలన మరియు అవినీతి రహిత పంపిణీ వ్యవస్థ లక్ష్యంగా ప్రభుత్వం రాజీ లేకుండా చర్యలు కొనసాగిస్తోందని మంత్రి స్పష్టం చేశారు.

**గత ప్రభుత్వ బకాయిల చెల్లింపు - రైతులకు ఆర్థిక ఊరటనిచ్చిన ప్రభుత్వం:**

గత ప్రభుత్వ కాలంలో రైతులకు చెల్లించాల్సి ఉండి పెండింగ్‌లో ఉన్న వేల కోట్ల రూపాయల బకాయిలను ప్రస్తుత ప్రభుత్వం ప్రాధాన్యతగా తీసుకుని విడుదల చేసినట్లు తెలిపారు. రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకుండా, వారికి రావాల్సిన నిధులు సకాలంలో అందేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. ఈ క్రమంలో ఒక విడతలో రూ.1000 కోట్లు, మరో విడతలో రూ.674 కోట్లు రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేసినట్లు వెల్లడించారు. రైతుల పట్ల ప్రభుత్వ నిబద్ధతను చాటుతూ, పెండింగ్ బకాయిల సమస్యను పరిష్కరించడం ద్వారా రైతాంగానికి ఆర్థిక భరోసా కల్పించామని పేర్కొన్నారు.

**భవిష్యత్ లక్ష్యాలు - పోషకాహారం, సాంకేతిక సేవలకు మరింత ప్రాధాన్యత:**

ప్రజలకు మరింత నాణ్యమైన, పోషక విలువలతో కూడిన సరుకులు అందించడంతో పాటు సాంకేతిక ఆధారిత సేవలను విస్తరించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. భవిష్యత్తులో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా మిల్లెట్స్ పంపిణీ చేపట్టడంతో పాటు, పామ్ ఆయిల్ మరియు సన్‌ఫ్లవర్ ఆయిల్‌ను అందుబాటులోకి తీసుకు రావడానికి చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. అదేవిధంగా వినియోగదారులకు మరింత సులభమైన, పారదర్శకమైన మరియు సాంకేతికత ఆధారిత సేవలు అందించేందుకు కొత్త సంస్కరణలను అమలు చేయనున్నట్లు వెల్లడించారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సంక్షేమం, పోషకాహారం మరియు డిజిటల్ సేవల సమన్వయంతో ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

**సిబ్బందికి ప్రత్యేక అభినందనలు:**

రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలు, ధాన్యం కొనుగోళ్లు, పారదర్శక పంపిణీ వ్యవస్థ మరియు సాంకేతిక సంస్కరణల విజయవంతమైన అమలుకు కృషి చేసిన జిల్లా యంత్రాంగం, సివిల్ సప్లైస్ అధికారులు, రైతు సహాయక కేంద్రాల సిబ్బంది, రేషన్ డీలర్లు మరియు సాంకేతిక బృందాలకు మంత్రి ప్రత్యేక అభినందనలు తెలిపారు. క్షేత్ర స్థాయిలో అంకితభావంతో పనిచేస్తూ రైతులు, వినియోగదారులకు సమర్థవంతమైన సేవలు అందిస్తున్న ప్రతి ఉద్యోగి ప్రభుత్వ విజయాల్లో భాగస్వామి అని పేర్కొన్నారు. రైతు సంక్షేమం, వినియోగదారుల రక్షణ మరియు పారదర్శక పరిపాలన అనే మూడు ప్రధాన లక్ష్యాలతో రాష్ట్ర ప్రభుత్వం మరింత సమర్థవంతంగా ముందుకు సాగుతుందని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ కె.కన్నబాబు, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఢిల్లీ రావు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# గుంటూరు పి.జి.ఆర్.ఎస్‌లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి







**గుంటూరు, (రాజధాని వార్తలు):** గుంటూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్ హాజరయ్యారు. ముఖ్యంగా పిజిఆర్ఎస్‌లో ప్రజా సమస్యలు ఎక్కువ భాగం రెవిన్యూ విభాగానికి సంబంధించినవే ఉంటున్నందున ప్రత్యేక రెవిన్యూ క్లినిక్‌లను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఎస్.ఆర్. శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న పి.జి.ఆర్.ఎస్‌కు చేరుకున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేరుగా రెవెన్యూ క్లినిక్‌లో ప్రవేశించారు. దాదాపు మూడు గంటలు రెవెన్యూ క్లినిక్‌లో కూర్చుని వివిధ కౌంటర్‌లలో వస్తున్న ఆర్జీలను పరిశీలించారు. ఆర్జీలను అధికారులు స్వీకరిస్తున్న తీరు, ప్రజలతో వ్యవహరిస్తున్న విధానం, స్పందిస్తున్న పరిస్థితిని గమనించారు. నేరుగా అర్జీదారులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. తరచుగా వచ్చే రెవిన్యూ సమస్యలను కులంకషంగా చర్చించారు. అర్జీదారుల నుండి వారి సమస్యలను సావధానంగా తెలుసుకున్నారు. అధికారులు, సిబ్బంది మధ్య సాధారణ అధికారిలా కూర్చుని ప్రజలకు వివరిస్తున్న తీరు, అందులో ఎదుర్కొంటున్న సమస్యలను గమనించారు. జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ కూడా ప్రధాన కార్యదర్శితో పాటు పాల్గొని అర్జీలు స్వీకరించారు.

**దివ్యాంగులు ఎక్కడ ఉంటే అక్కడకే**

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో తమ సమస్యలు విన్నవించుటకు కొంత మంది దివ్యాంగులు వచ్చారు. వీల్ చైర్‌లలో కొంతమంది రాగా, కొంత మంది ఆటోలో వచ్చారు. వీరి పరిస్థితిని గమనించిన జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ "మీరు ఎక్కడ ఉంటే... మేము అక్కడకే వస్తాం" అంటూ వారి వద్దకు వెళ్ళి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సి యం. సాయికాంత్ వర్మ, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, డి ఆర్ ఓ షేక్ ఖాజావలి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నకిలీ ఓట్లకు చెక్ పెట్టి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు

## - ఎస్.ఐ.ఆర్ సమావేశంలో ఎమ్మెల్యే ఆనందరావు





**అల్లవరం, (రాజధాని వార్తలు):** అక్రమ ఓట్లను అడ్డుకుని అర్హులైన ఏ ఒక్క ఓటరు నష్టపో కుండా ముసాయిదా ఓటరు జాబితాను పకడ్బందీగా సిద్ధం చేయడమే 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' (ఎస్.ఐ.ఆర్) ముఖ్య ఉద్దేశమని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు మండల స్థాయి ఎస్.ఐ.ఆర్ శిక్షణా కార్యక్రమం మండల టీడీపీ అధ్యక్షుడు దెందుకూరి సత్తిబాబు రాజు ఆధ్వర్యంలో అల్లవరం బసవ మంగాయమ్మ కళ్యాణ మండపంలో శనివారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు, ప్రత్యేకత నియోజకవర్గ పరిశీలకురాలు వనమాడి సుశ్మిత హాజరై మాట్లాడారు. బూత్ లెవెల్ ఏజెంట్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్, కో-క్లస్టర్ యూనిట్ ఇన్ఛార్జ్‌లు, మండల పార్టీ ప్రెసిడెంట్లు, పార్టీ సీనియర్, ముఖ్య నాయకులకు ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై ప్రత్యేక శిక్షణ ఇచ్చి దిశానిర్దేశం చేశారు. కూటమి ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా ఎన్నికల సంఘం మార్గదర్శకాలను ప్రతి ఒక్కరూ క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని గతంలో జరిగిన ఓట్ల అక్రమాలు, దొంగ ఓట్లు, అన్యాయంగా ఓటర్ల తొలగింపు వంటి అంశాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఎమ్మెల్యే ఆనందరావు పార్టీ కేడర్‌కు సూచించారు. ఇందులో భాగంగా పాత ఓటర్ల జాబితాను తాజా జాబితాతో పోల్చి చూస్తూ, తప్పులను, తప్పిపోయిన పేర్లను తక్షణమే గుర్తించాలని స్పష్టం చేశారు. బీఎల్‌ఏలు, క్లస్టర్ ఇన్ఛార్జ్‌లు స్థానిక బీఎల్‌వోలతో సమన్వయం చేసుకుంటూ నియోజకవర్గంలోని ప్రతి ఇంటినీ కనీసం రెండుసార్లు సందర్శించి 100% ఓటర్ల ధృవీకరణ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. కొత్త ఓటర్ల నమోదు కోసం ఫారం-6, మరణించిన లేదా వేరే ప్రాంతాలకు మారిన వారి తొలగింపుకు ఫారం-7, మరియు వివరాల మార్పుల కోసం ఫారం-8 లను సకాలంలో సేక రించి దాఖలు చేయాలని, ప్రతి బూత్‌లో రోజుకు కనీసం 50 ఫారమ్‌లు సేకరించే లక్ష్యంతో పని చేయాలని సూచించారు భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ప్రతి బూత్‌లో గరిష్టంగా 1,200 మంది ఓటర్లు మాత్రమే ఉండేలా చూసుకోవాలని ఒకవేళ అంతకంటే ఎక్కువ ఉంటే వెంటనే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో సేకరించిన రోజువారీ పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు మై టీడీపీ యాప్‌లో నమోదు చేయాలని కేడర్‌ను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పనిచేసే సమయంలో సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు లేదా వేధింపులు ఎదురైనా నియోజకవర్గ స్థాయి న్యాయ బృందాల సహాయంతో ఎఫ్ఐఆర్ నమోదు చేయిస్తామని అధికారులు అక్ర మాలకు పాల్పడితే ఈఆర్వో, ఏఈఆర్వో, డీఈఓల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. నియోజకవర్గంలో 100% పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపొందేలా శ్రమించాలని ఎమ్మెల్యే ఆనందరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్‌లు కడలి వెంకటేశ్వరరావు, వేగిరాజు వెంకటరాజు, బండిగుప్తాపు సత్తిబాబు, దాట్ల గోపీరాజు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి కోర్టులో న్యాయమూర్తుల నియామకం చేపట్టండి

## - లిఫ్ట్ సౌకర్యం కల్పించాలని జిల్లా జడ్జి అరుణ సారికకు వినతి



**శ్రీకాళహస్తి టౌన్, (రాజధాని వార్తలు):** శ్రీకాళహస్తి బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు చిత్తూరులో జిల్లా జడ్జి అరుణ సారికను శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి కోర్టులో ప్రస్తుతం తగిన సంఖ్యలో న్యాయమూర్తులు లేకపోవడం వల్ల కేసుల పెండింగ్ అధికంగా ఉందని, వెంటనే న్యాయమూర్తులను నియమించి న్యాయసేవలను మరింత సమర్ధవంతంగా అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా కోర్టు భవనంలో లిఫ్ట్ సౌకర్యం లేకపోవడంతో కక్షిదారులు, న్యాయవాదులు రెండు అంతస్తులు ఎక్కి దిగడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, లిఫ్ట్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే శ్రీకాళహస్తి బార్ అసోసియేషన్‌కు ప్రత్యేక భవనం లేకపోవడంతో బార్ అసోసియేషన్ భవన నిర్మాణానికి అనుమతులు మంజూరు చేసి అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా జడ్జిని కోరారు. ఈ వినతులపై జిల్లా జడ్జి సానుకూలంగా స్పందించి, సంబంధిత అంశాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు బార్ అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆరంభాకం మునిప్రసాద్, ఉపాధ్యక్షుడు కాకి చిన్న అంకయ్య, కార్యదర్శి తులసీరామ్, సీనియర్ న్యాయవాదులు కన్నలి ప్రభాకర్ రెడ్డి, కె.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సునీల్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసిన ఆర్డీవో అరుణ కుమారి



**గూడూరు, (రాజధాని వార్తలు):** గూడూరు ఆర్‌డిఓగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎం అరుణకుమారి శనివారం గూడూరు శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్‌ను క్యాంప్ కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా చండ్ర రాజేశ్వరరావు జయంతి వేడుకలు

**గూడూరు, (రాజధాని వార్తలు):** బడుగు, బలహీన వర్గాల కోసం నిరంతరం కృషి చేసిన ఆదర్శ నేత చండ్ర రాజేశ్వరరావు జయంతి వేడుకలను గూడూరు సిపిఐ కార్యాలయంలో నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కన్వీనర్ యాదాల సునీల్ కుమార్ మాట్లాడుతూ చండ్ర రాజేశ్వరరావు తన వెయ్యి ఎకరాల ఆస్తిని పేదలకు దారాదత్తం చేశారని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అని పేర్కొన్నారు. యువత కామ్రేడ్ చండ్ర రాజేశ్వరరావును ఆదర్శంగా తీసు కొని ఆయన ఆశయాలను కొనసాగించాలన్నారు. ఆయన తుదిశ్వాస వరకు పేదల అభివృద్ధి కొరకు అనేక పోరాటాలు చేశారని పేర్కొన్నారు. త్వరలో చిల్లకూరు మండలంలోని పారిచర్ల వారి పాలెం దగ్గర సి.ఆర్ ఫౌండేషన్ వృద్ధుల ఆశ్రమాన్ని త్వరలో ఏర్పాటు చేస్తున్నట్లు




తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, చరణ్, మోహన్, భార్గవ్, తదితరులు పాల్గొన్నారు.

# స్నేహ బాలల సంఘం పిల్లలకు పర్యావరణంపై అవగాహన






**రేణిగుంట, (రాజధాని వార్తలు):** రేణిగుంట మండలం చైతన్య పురం గ్రామం నందు చైల్డ్ రైట్స్ అండ్ యు వారి సహాయ సహకారంతో ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో పర్యావరణంపై అవగాహన కల్పించి వాతావరణం కాలుష్యం నివారణ ప్లాస్టిక్ వాడకం తగ్గిం చడం రాబోయే రోజులలో ప్లాస్టిక్ పూర్తిగా తగ్గించడం రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రత నివారణకు వివిధ రకాల మొక్కలు నాటడం ఉన్న చెట్లు కాపాడుకోవడం పర్యావరణం సమతుల్యం చేసుకోవడంపై ప్రగతి రేణిగుంట మండల కోఆర్డినేటర్ జయలక్ష్మి విద్యార్థులకు అవగాహన కల్పించి పర్యావరణ నిర్మూలనకై పిల్లల చేత వివిధ రకాల డ్రాయింగ్ వేయించడం జరిగింది. పర్యావరణం కాపాడడం మన అందరి బాధ్యత అని గుర్తు చేశారు. మన గ్రామంలో మురుకు కాలవలో శుభ్రం చేసుకోవడం పరిసరాల పరిశుభ్రత నీరు వృధా చేయకుండా భూగర్భ జలాలను పెంచుకోవడంపై అవగాహన కలిగించారు. వీధులలో ర్యాలీ నిర్వహించి ప్రతి ఇంటికి చెట్లు నాటుదాం పర్యావరణాన్ని కాపా డుకుందాం అంటూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిబిఓఎస్ అంగనవాడి టీచర్ మల్లీశ్వరి హెల్పర్ వనజ ఎస్సీ వి లీడర్స్, ప్రగతి సంస్థ కమ్యూనిటీ ఆర్గనైజర్ సురేష్, పిల్లలు పాల్గొన్నారు.

# ప్రగతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ కార్యక్రమాలపై అవగాహన





**శ్రీకాళహస్తి, (రాజధాని వార్తలు):** శ్రీకాళహస్తి రూరల్ మండలంలోని విద్యార్థులకు ప్రగతి స్వచ్ఛంద సంస్థ కన్వీనర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని గ్రామాల్లో బివి పురం, పాపనపల్లి దొడ్లమిట్ట ఎర్రగుడిపాడు గ్రామాల్లో విద్యార్థులకు సద్వినియోగం చేసేందుకు పర్యావరణం పరిరక్షణకు మొక్కల పెంపకం వాతావరణ కాలుష్యం నివారణ, ప్లాస్టిక్ విని యోగం తగ్గించడం, ఇంధన పొదుపు విద్యుత్ ఆదా నీరు సక్రమంగా వినియోగించడం నీటి వినియోగం, వేసవిలో నీటి ఎద్దడి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అగ్ని ప్రమాదాలు జరగకుండా అప్రమత్తత వంటి కార్యక్రమాలు అవగాహన కల్పించామన్నారు. పిల్లల్లో సృజనాత్మకత వెలికి తీయడం, వృధాగా ఉన్న వస్తువులను సేకరించి వాటికి రంగులు వేసి అందమైన వస్తువులుగా రూపొందించడం, తక్కువ ఖర్చుతో స్థానికంగా దొరికే వస్తువులతో కళాఖండాలుగా బాలలు బాలికలు తయారుచేసి అద్భుతంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వేసవిని సద్వినియోగం చేసుకుని సమయం వృధా కాకుండా కొందరు పిల్లలు చెడు వ్యసనాలను బారిన పడకుండా మానసికంగా వారిని యోగా వంటి కార్యక్రమాలపై ఆటపాటలతో శారీరిక మానసిక దృఢ సంకల్పాలే విద్యార్థులను ఉన్నత శిఖరాలు వైపు మళ్ళించేందుకు ప్రగతి సంస్థ వేసవి సెలవుల్లో ఇంటింటా బాల బాలికలను కలిసి వారిని గ్రామంలో ఒక చోటికి చేర్చి అవగాహన కల్పిస్తున్నారు. అలాగే పిల్లలు త్వరలో పాఠశాలకు వచ్చేందుకు సంసిద్ధంగా తయారు కావాలని పిల్లలకు తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ కార్యక్ర మంలో ప్రగతి సంస్థ కో-కన్వీనర్ రామచంద్ర విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# చెత్త సేకరణకు ఎలక్ట్రిక్ ఆటోలను ప్రారంభించిన బొజ్జల బృందమ్మ


**శ్రీకాళహస్తి టౌన్, (రాజధాని వార్తలు):** ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన పథకం ద్వారా అందిన చెత్త సేకరణకై ఎలక్ట్రిక్ ఆటోలను తొట్టంబేడు మండల కార్యాలయం వద్ద కూటమి నాయకులు అధ్వర్యంలో ఎమ్మెల్యే మాతృమూర్తి బొజ్జల బృందమ్మ శనివారం ప్రారంభించారు. టిడిపి తొట్టంబేడు మండల అధ్యక్షులు ముని రాజ నాయుడు, బిజెపి సీనియర్ నాయకులు జివి అమర్ నాథ్‌లు ఆటోలను కొంతదూరం నడిపి ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో స్వచ్ఛభారత్ నినాదంతో గ్రామాలకు పథకాలు ద్వారా నిధులు మంజూరు చేయడం వల్ల ఎలక్ట్రిక్ వాహనాల ద్వారా చెత్త సేకరణ చేయడం జరుగుతోందన్నారు. అందువల్ల అటు పరిసరాలు పరిశుభ్రత, కాలుష్య నివారణకు ఈ వాహనాలు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు రాష్ట్రం స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌గా ఉండాలని తెలియ జేస్తూ నియోజకవర్గం శాసనసభ్యులు బొజ్జల వెంకట సుదీర్



రెడ్డి ఎంత గానో నియోజకవర్గం అభివృద్ధి కొరకు అధికారులతో ఎప్పటికప్పుడు చర్చించి నిధులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో పి.సురేంద్రనాథ్, డిప్యూటీ ఎంపిడివో భార్గవ్, గాలి మురళి నాయుడు, జయచంద్ర నాయుడు, గుడిమల్లం చేర్మన్ గిరినాయుడు, కూటమి నాయకులు మండల అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మూలాపేట డీఎస్ఆర్ హైస్కూల్ రాష్ట్రానికే ఆదర్శంగా నిలవాలి


## - రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ





**నెల్లూరు టౌన్, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగరంలోని మూలాపేటలో డీఎస్ఆర్ గ్రూప్ ఆధ్వర్యంలో అభివృద్ధి చేస్తున్న డీఎస్ఆర్ హైస్కూల్ నిర్మాణ పనులను రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గతంలో శిథిలావస్థకు చేరుకున్న ప్రభుత్వ పాఠశాలలను ఆధునిక వసతులతో కూడిన విద్యాలయాలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. ఇప్పటికే నెల్లూరులోని వీఆర్ హైస్కూల్‌ను సిఎస్ఆర్ నిధులతో అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. అదే స్ఫూర్తితో మూలాపేట డీఎస్ఆర్ హైస్కూల్‌ను కూడా అత్యాధునిక సౌకర్యాలతో రూపుదిద్దుతున్నామని చెప్పారు. విద్యార్థులకు అవసరమైన ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, మ్యాథమెటిక్స్, ఇంగ్లీష్, కంప్యూటర్, రోబోటిక్స్ ల్యాబ్‌లతో పాటు క్రీడా సదుపాయాలు కల్పించేలా ప్రణాళికాబద్ధంగా పనులు జరుగుతున్నాయని వివరించారు. డీఎస్ ఆర్ గ్రూప్ చైర్మన్ సుధాకర్ రెడ్డి పాఠశాల అభివృద్ధికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. సుమారు రూ.20 కోట్ల వ్యయంతో పలు దశల్లో చేపట్టనున్న ఈ ప్రాజెక్టులో తొలి దశ పనులు వేగంగా పూర్తవుతున్నాయని తెలిపారు. నెల్లూరులోని పలు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి పారిశ్రామికవేత్తలు, దాతలు ముందుకు రావడం సంతోషకరమన్నారు. డీఎస్ఆర్ హైస్కూల్ నిర్మాణం పూర్తయిన తర్వాత రాష్ట్రానికే ఆదర్శ పాఠశాలగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డీఎస్ఆర్ గ్రూప్ యాజమాన్యానికి మంత్రి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. డిఎస్ఆర్ గ్రూపు సంస్థల అధినేత సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి నారాయణ సూచనల మేరకు అత్యాధునిక సౌకర్యాలతో డి ఎస్ ఆర్ హైస్కూల్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. అద్భుతమైన ప్లేగ్రౌండ్, మినరల్ వాటర్ సౌకర్యం, విద్యార్థులు అస్వస్థతకు గురైనప్పుడు ఫస్ట్ ఎయిడ్ చేసేందుకు ప్రత్యేక గదిని కూడా నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఉపాధ్యాయులు, స్టాఫ్‌కు ప్రత్యేక క్వార్టర్స్ కూడా నిర్మిస్తున్నట్లు చెప్పారు. మూలపేట స్కూల్‌తో ఉన్న ప్రత్యేక అనుబంధంతో ఈ పాఠశాలను ఎంపిక చేసుకుని అభివృద్ధి చేసినట్లు చెప్పారు. మంత్రికి ఇచ్చిన మాట మేరకు అది తక్కువ కాలంలోనే ఈ పాఠశాల నిర్మాణాన్ని పూర్తి చేసినట్లు చెప్పారు. అన్ని రకాల ల్యాబ్స్, 14 రకాల క్లాస్ రూమ్స్, పూర్తిస్థాయిలో కంప్యూటర్స్, ఫర్నిచర్ ఏర్పాటు చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేసినట్లు చెప్పారు. మంత్రి వెంట మేయర్ సుజాత, డీఈఓ ఆర్ బాలాజీ రావు, స్థానిక నేతలు ఉన్నారు.

# శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ నిర్మాణానికి రూ.10 లక్షల టిటిడి నిధులు మంజూరు




**గూడూరు రూరల్, (రాజధాని వార్తలు):** గూడూరు మండల పరిధిలోని కొండగుంట గ్రామంలో వెలసియున్న శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ నిర్మాణం కోసం తిరుమల తిరుపతి దేవస్థానం నుండి 10 లక్షల రూపాయి నిధులను మంజూరయ్యాయి. ఆ దేవాలయ నిర్మాణానికి అవసరమైన విధులను గూడూరు నియోజక వర్గ వైసీపీ సీనియర్ నాయకులు యెద్దల నరేంద్ర రెడ్డి విజ్ఞప్తి మేరకు, ఎమ్మెల్సీ, గూడూరు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి మేరిగ మురళీధర్ నవంబర్ 2023లో టిటిడి ఛైర్మన్‌గా ఉన్న కరుణాకర్ రెడ్డి ఆయన నివాసంలో కలిసి వినత పత్రం అందించారు. ప్రభుత్వం మారడంతో ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ చొరవతో ఎంపీ మద్దెల గురుమూర్తి పలుమార్లు టిటిడి ఈవో ఛైర్మన్‌లకు లేఖలు అంద జేశారు. స్పందించిన టిటిడి 2026 జూన్ 5న 10 లక్షల రూపాయల నిధుల మంజూరుకు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కొండగుంట గ్రామ ప్రజలు తమ గ్రామ దేవాలయ అభివృద్ధికి సహకరించిన యెద్దల నరేంద్ర రెడ్డి, ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్, ఎంపీ మద్దెల గురుమూర్తిలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# సంపాదకీయం

## నిల్ బ్యూరోక్రసీ (సమాంతర వ్యవస్థ): తాత్కాలిక నియామకాలతో కార్యాలయాల్లో ఏకఛత్రాధిపత్యం

ప్రభుత్వ కార్యాలయాల్లో ఏదైనా పోస్టు ఖాళీ అయినప్పుడు, పనులు ఆలస్యం కాకుండా చూడాల్సిన ఒత్తిడి ప్రభుత్వంపై పడుతుంది. ప్రజా ఒత్తిడిని, వ్యవస్థాగత ఆలస్యాలను ఎదుర్కొనేందుకు ఒకదాని తర్వాత ఒకటి వచ్చే ప్రభుత్వాలు తరచుగా ఒక సులువైన దారిని ఎంచుకుంటున్నాయి. సాధారణ, పారదర్శకమైన నియామక ప్రక్రియను పక్కన పెట్టి, కాంట్రాక్టు లేదా ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగులను నియమించడం. ప్రభుత్వ పనుల వేగాన్ని పెంచడానికి, తక్షణ పరిపాలనా ఖర్చులను తగ్గించుకోవడానికి ఇదొక తరుణోపాయంగా పైకి కనిపిస్తున్నప్పటికీ, ఈ విధానం అంతర్గతంగా తీవ్రమైన నష్టాన్ని చేకూరుస్తోంది. ప్రభుత్వ పనితీరును సజావుగా సాగించాల్సింది పోయి, ఇటువంటి తాత్కాలిక నియామక పద్ధతులు ప్రభుత్వ ఉద్యోగ రంగంలో ఒక ప్రమాదకరమైన ధోరణికి తెరతీశాయి, అదే కార్యాలయాల్లో నిర్దిష్ట వర్గాల ఏకఛత్రాధిపత్యం.

**తప్పుడు సమర్థన - నకిలీ సామర్థ్యం**

ఔట్‌సోర్సింగ్ విధానాన్ని సమర్థించడానికి చెప్పే ప్రధాన కారణం "వేగం". సాధారణ ప్రభుత్వ నియామకాలకు చాలా సమయం పడుతుంది, కాబట్టి కాంట్రాక్ట్ నియామకాల ద్వారా ఖాళీలను వెంటనే భర్తీ చేయవచ్చని భావిస్తారు. అయితే, ఈ తక్షణ ఉపశమనం పరిపాలనలో దీర్ఘకాలిక సమస్యలకు దారి తీస్తోంది.

**పక్షపాత ఎంపిక & కమ్యూనిటీల ఆధిపత్యం:**

పబ్లిక్ సర్వీస్ కమిషన్ల ద్వారా జరిగే పారదర్శకమైన, నిష్పాక్షికమైన నియామక ప్రక్రియ ఇక్కడ ఉండదు. దీనివల్ల, కాంట్రాక్టు నియామకాలు తరచుగా బంధుప్రీతికి లేదా రాజకీయ అండదండలు ఉన్నవారికి అనుకూలంగా మారుతుంటాయి. కాలక్రమేణా, నిర్దిష్ట కార్యాలయాలు లేదా విభాగాలు ఒకే రకమైన సామాజిక వర్గం లేదా ప్రయోజనాల గ్రూపుల హస్తగతమై, ఆయా కార్యాలయాల్లో ఒక అలిఖిత "ఏకఛత్రాధిపత్యం" ఏర్పడుతుంది.

**పక్షపాత జవాబుదారీతనం:**

ఈ తాత్కాలిక ఉద్యోగులు తమ అర్హత లేదా ప్రతిభ ఆధారంగా కాకుండా, చాలా వరకు వ్యక్తిగత లేదా రాజకీయ పరిచయాల ద్వారా పదవులు పొందుతారు. దీనివల్ల వారి విధేయతలు ప్రభుత్వ నియమాలపై కాకుండా వారిని నియమించిన వారిపైనే ఉంటాయి. దీని ఫలితంగా ఒక ప్రమాదకరమైన ధోరణి కనిపిస్తుంది. పనులు తమ వర్గానికి లేదా తమను ప్రోత్సహించిన వారికి సంబంధించినవి అయితే వేగంగా పూర్తవుతాయి, అదే సామాన్య ప్రజల పనులు అయితే తీవ్రమైన అలసత్వానికి, కాలయాపనకు గురవుతాయి.

**ప్రభుత్వాలు మారినప్పుడల్లా ఇదే తంతు:**

కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడల్లా ఈ చక్రం పునరావృతమవుతుంది. కొత్తగా వచ్చిన ప్రభుత్వం పాత కాంట్రాక్ట్ కార్మికులను తొలగించి, తమకు అనుకూలమైన కొత్తవారిని నియమిస్తుంది. దీనివల్ల పనుల్లో పక్షపాతం, కార్యాలయాల్లో ఏకఛత్రాధిపత్యం అనే ఆట కొత్త ముఖాలతో మళ్లీ మొదలవుతుంది. ప్రభుత్వ రంగానికి జరుగుతున్న రెట్టింపు నష్టం తాత్కాలిక సిబ్బందిపై ఈ విధంగా పూర్తిగా ఆధారపడటం వల్ల వ్యవస్థాగతంగా తీవ్ర నష్టం వాటిల్లుతోంది.

**వ్యవస్థాగత స్తబ్దత :**

శాశ్వత ఉద్యోగుల పదోన్నతులకు ఆటంకం కలుగుతోంది. కీలకమైన ఖాళీలను నిరంతరం కాంట్రాక్ట్ కార్మికులతో భర్తీ చేయడం వల్ల రెగ్యులర్ ఉద్యోగుల పదోన్నతి ప్రక్రియ నిలిచిపోయి, తద్వారా వారి పనితీరు, నైతిక స్థైర్యం దెబ్బతింటున్నాయి. అంతేకాకుండా, కాంట్రాక్టు లేదా అవుట్‌సోర్సింగ్ సిబ్బందిపై ఆధారపడటం వల్ల తలెత్తే సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి. శాశ్వత ఉద్యోగుల పదోన్నతుల కోసం తమ రాజకీయ నాయకులు లేదా వారి పోషకులు ఇచ్చే ఆదేశాలతో ఈ ఉద్యోగులు సమస్యలను సృష్టిస్తున్నారు. అంతేకాకుండా, ఇది సామాన్య ప్రజల హక్కులను కాలరాస్తోంది. నిష్పాక్షికంగా పని చేయాల్సిన ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రజలు జవాబు దారీతనం లేని తాత్కాలిక ఉద్యోగులపై ఆధారపడాల్సి వస్తోంది. దీనివల్ల ప్రభుత్వ సేవలు సామాన్యుడికి అందకుండా, కేవలం ప్రాబల్యం ఉన్న వర్గాలకే పరిమితమవుతున్నాయి.

**రాజ్యాంగ సమతుల్యతను పునరుద్ధరించడం:**

జీఓ 77 ప్రాధాన్యత ఇలాంటి స్థానిక ఏకఛత్రాధిపత్యాలను తొలగించి, ప్రభుత్వ పనులు సజావుగా సాగాలంటే, ప్రభుత్వం ఖచ్చితంగా క్రమబద్ధమైన శాశ్వత నియామక ప్రక్రియల వైపు మళ్లాలి. ఈ సమస్యను సరిదిద్దడానికి లిగవర్నమెంట్ ఆర్డర్ (G.O.) Ms. No. 77 (2023) వంటి విధానాలు ఒక సరైన మార్గదర్శిగా నిలుస్తాయి. జీఓ 77 (G.O. 77) యొక్క ముఖ్య ఉద్దేశ్యం - ఏకఛత్రాధిపత్యంపై దీని ప్రభావం.

**రోస్టర్ విధానాన్ని కచ్చితంగా అమలు చేయడం**

నిర్దిష్ట వర్గాలకు కేటాయించిన రిజర్వేషన్ నిబంధనలను తప్పనిసరి చేస్తుంది, తద్వారా ఒకే సమూహం మొత్తం ఆఫీసును ఆక్రమించడం చట్టపరంగా అసాధ్యం అవుతుంది. సమాంతర కేటాయింపులు మహిళలు, దివ్యాంగులు మరియు క్రీడా కోటా వంటి విభాగాలకు అన్ని వర్గాలలో సమాన ప్రాతి నిధ్యం లభించేలా చేస్తుంది.

**మెరిట్ ఆధారిత పారదర్శక నియామకాలు**

స్థానిక ప్రయోజనాల కోసం చేసే తాత్కాలిక నియామకాల స్థానంలో, అర్హత ఆధారంగా పారదర్శకమైన ఎంపికను తీసుకొస్తుంది. అన్ని ఖాళీలలో చట్టబద్ధంగా విభిన్న సామాజిక వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా, జీఓ 77 వంటి నిబంధనలు గ్రూపు రాజకీయాలను, బంధుప్రీతిని సమూ లంగా అణచివేస్తాయి. ప్రభుత్వ కార్యాలయం అన్ని వర్గాల కలయికతో, రాజ్యాంగబద్ధమైన సమతుల్యతతో ఉన్నప్పుడు, ఏ ఒక్క సమూహం కూడా ప్రజా పనులను అడ్డుకునే అవకాశం ఉండదు. ప్రభుత్వ పరిపాలనలో ఔట్‌సోర్సింగ్ అనేది కేవలం అత్యంత ప్రత్యేకమైన, స్వల్పకాలిక సాంకేతిక అవసరాలకు మాత్రమే పరిమితం కావాలి-అంతేకాని, నిత్యావసర పరిపాలనా విధులకు అది ప్రత్యామ్నాయం కాకూడదు. ప్రభుత్వ విభాగాలు నిష్పాక్షికంగా, సమర్థవంతంగా పనిచేయాలని ఆశిస్తే, తాత్కాలిక నియామకాలనే స్వల్పకాలిక దారులను వెతకడం ఆపాలి. ప్రజాస్వామ్య వ్యవస్థలో నిజమైన సామర్థ్యం నిబంధనలను దాటవేయడం వల్ల రాదు; ప్రభుత్వ నియమాలు తాము సేవ చేయాల్సిన సమాజంలోని అన్ని వర్గాల ప్రతిభను, ప్రాతినిధ్యాన్ని ప్రతిబింబించేలా ఉన్నప్పుడే సాధ్యమవుతుంది.

# కొబ్బరి విలువ ఆధారిత ఉత్పత్తులపై దృష్టి సారించాలి : మంత్రి శ్రీనివాస్

**- కొబ్బరి, క్వాయర్ పరిశ్రమల అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలి**

**- మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌ను కోరిన ఎమ్మెల్యే ఆనందరావు**




**అమలాపురం, (రాజధాని వార్తలు):** కోనసీమ జిల్లాలో కొబ్బరి సాగు విస్తారంగా ఉన్నందున కేవలం పచ్చి కొబ్బరి విక్రయాలకే పరిమితం కాకుండా, కొబ్బరి ఆధారిత విలువ ఆధారిత ఉత్ప త్తుల తయారీపై పారిశ్రామికవేత్తలు దృష్టి పెట్టాలని సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (ఎం ఎస్ ఎం ఈ), సెర్ప్ (ఎస్ ఈ ఆర్ పి), ఎన్నారై సాధికారత మరియు సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టరేట్ 'గోదావరి భవన్'లో కొబ్బరి ఉత్పత్తుల విలువ ఆధారిత పెంపుదల (కోకోనట్ వ్యాల్యూ ఎడిసన్) పై పారిశ్రామిక సంఘాలతో ప్రత్యేక ముఖాముఖి సమావేశం శనివారం ఘనంగా జరిగింది. ఈ ఉన్నత స్థాయి సమీక్ష సమా వేసానికి ముఖ్య అతిథులుగా మంత్రి శ్రీనివాస్ హాజరుకాగా అమలాపురం శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు, జిల్లా కలెక్టర్ మహేష్ రావిరాల, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, ఎమ్మెల్సీ రాజశేఖరం హాజరయ్యారు. సమావేశంలో మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ కొబ్బరి నూనె, కొబ్బరి పొడి, పీచు మరియు ఇతర అనుబంధ పరిశ్రమల స్థాప నకు ఎం ఎస్ ఎం ఈ శాఖ ద్వారా ప్రభుత్వం తరపున అవసరమైన సబ్సిడీలు, మౌలిక వసతులు పూర్తి సాంకేతిక సహకారాన్ని అందిస్తామని స్పష్టం చేశారు. పారిశ్రామిక సంఘాల ప్రతినిధులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఈ సందర్భంగా మంత్రి అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి సానుకూలంగా స్పందించారు. ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు పారిశ్రామిక విజన్‌కు అనుగుణంగా కోనసీమ ప్రాంతంలో కొబ్బరి ఆధారిత పరిశ్రమలను ప్రోత్సహించడం, రైతులకు లాభసాటి ధరలు కల్పించడం స్థానిక యువతకు ఉపాధి అవకాశాలను పెంచడమే లక్ష్యంగా ఈ సదస్సు నిర్వహించడం జరిగిందన్నారు. సమావేశంలో అమలాపురం ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ కోనసీమ జిల్లా ఏర్పడిన తర్వాత ఈ విధంగా క్వాయర్ (తాటి/కొబ్బరి పీచు) పరిశ్రమ నిర్వాహకులను, కొబ్బరి రైతులను ప్రత్యేకంగా ఆహ్వానించి ఈ రంగాన్ని బలోపేతం చేస్తూ ఉపాధి కల్పన కోసం ఏర్పాటు చేసిన మొదటి సమావేశం ఇదేనని అన్నారు. చంద్ర బాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న ప్రతిసారీ జిడిపి తో పాటు వ్యవసాయ, పారిశ్రామిక రంగాల సమగ్ర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెడతారని ఆయన అద్భుతమైన ప్రోగ్రామింగ్ వల్లే ఈ రోజు ఈ కార్యక్రమం సాధ్యమైందని అన్నారు. ఇతర జిల్లాలతో పోలిస్తే అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పరిశ్రమలు చాలా తక్కువగా ఉన్నాయని పారిశ్రామికంగా వెనుకబడి ఉన్నామని ఎమ్మెల్యే ఆనందరావు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. కోనసీమ జిల్లాలో కొబ్బరి పంట ప్రధానమైనది కాబట్టి ఇక్కడి రైతులను పరిశ్రమలను ప్రోత్సహించడానికి ప్రభుత్వపరంగా ఒక ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించాలని ఎమ్మెల్యే మంత్రిని కోరారు. దీనితో పాటు, ఉమ్మడి జిల్లాలో రాజమండ్రిలో ఉన్న 'కోకనట్ (కొబ్బరి బోర్డు) ను, కొబ్బరి ఉత్పత్తి అత్యధికంగా ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాకు అవసరమైన స్థలాన్ని కేటాయించి తీసుకురావాలని దీనిపై మంత్రి ప్రత్యేక చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. కోనసీమ ప్రాంత ముఖ చిత్రాన్ని మార్చడంలో కొబ్బరి ఆధారిత పరిశ్రమలు కీలక పాత్ర పోషిస్తాయని, నూతన పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ పారిశ్రామిక సంఘాల ప్రతినిధులు, క్వాయర్ పరిశ్రమ నిర్వాహకులు, కొబ్బరి రైతులు, జిల్లా అధికారులు కూటమి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు...ఒక్కరోజు ఆదాయంగా రూ. 2.73 లక్షలు





**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** తొలి తిరుపతిగా ప్రసిద్ధి చెందిన పెద్దాపురం మండలం చదలాడ తిరుపతి శ్రీ శృంగారవల్లభ స్వామి దేవస్థానానికి శనివారం భక్తులు పోటెత్తారు. సుమారు 20 వేలు మంది భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. శ్రీ స్వామి వారిని ప్రత్యేక పూజల్లో పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్‌లు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ప్రత్యేక అలంకరణలో స్వామివారిని ఉంచి ఆలయ అర్చకులు పూజలు చేపట్టారు. కాగా శనివారం ఆలయానికి ప్రత్యేక దర్శనం టిక్కెట్ల ద్వారా రూ. 1,87,510, అన్నదాన విరాళములు ద్వారా రూ. 55,654, కేశ ఖండన ద్వారా రూ. 7680, తులా భారం ద్వారా రూ. 300, లడ్డు ప్రసాదం ద్వారా రూ. 22,155, వెరశి రూ. 2,73,299 ఆదాయం సమకూరినట్టు ఆలయ కార్య నిర్వహణాధికారి వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. దేవస్థానం తరుపున భక్తులకు ఉదయం పులిహోర ప్రసాదం, వేసవి దృష్ట్యా భక్తులకు మజ్జిగ పంపిణి చేపట్టారు. అలాగే ప్రత్యేక పూజలకు విచ్చేసిన పెద్దాపురం శాసన సభ్యులు నిమ్మకాయల చిన్నరాజప్ప జిల్లా ఉపాధ్యక్షులు రంగనాగ్‌లకు ఆలయ అర్చకులు వేద ఆశీర్వాదం అందజేశారు. అనంతరం దేవస్థానంనందు జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమములలో భాగంగా జరుగుచున్న రాజగోపురం నిర్మాణ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. కాగా శనివారం సుమారు 3500 మంది భక్తులు స్వామివారి అన్న ప్రసాదం స్వీకరించినట్టు ఆలయ అధికారి చెప్పారు. ఈ కార్య క్రమంలో ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణా చార్యులు, ధర్మకర్తల మండలి చైర్మన్ మెయిళ్ళ సంధ్య కృష్ణమూర్తి, తెదేపా నాయకులు బడుగు శ్రీకాంత్, అడబాల కుమార స్వామి, ఆలయ ధర్మకర్తలు, గ్రామస్తులు భక్తులకు సేవలు అందించినట్టు ఆలయ అధికారి శ్రీనివాసరావు తెలిపారు.

# దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి : బి.ఎస్.పి డిమాండ్

**అమలాపురం, (రాజధాని వార్తలు):** 1950 రాష్ట్రపతి ఉత్తర్వులను రద్దు చేయాలని, దళిత క్రైస్తవులకు ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలని, భారతదేశంలో దళిత క్రైస్తవులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని బహుజన సమాజ్‌వాది పార్టీ డిమాండ్ చేసింది. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలోని అబ్బిరెడ్డి రాందాస్ కాలనీలో శనివారం బహుజన్ సమాజ్ పార్టీ ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బహుజన్ సమాజ్ పార్టీ బి.ఎస్.పి రాష్ట్ర కార్యదర్శి బత్తుల లక్ష్మణరావు, జిల్లా అధ్యక్షులు బూసి జాన్మోషే, జిల్లా ఇంచార్జ్ కుసుమ వెంకటే శ్వరరావు మాట్లాడుతూ దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జోనల్ సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో అమలాపురం బుద్ధ విహార్‌లో 8వ తేదీన సెమినార్ నిర్వహించడం జరుగుతుందన్నారు. దీనికి బహుజనవాదులు, క్రైస్తవ సోదరలు హాజరుకావాలని పిలుపునిచ్చారు. రాజకీయ పార్టీలు వాళ్ళ స్వార్థ రాజకీయాలకు మతం రంగు పులిమి దళిత




క్రైస్తవులకు రిజర్వేషన్ హక్కులు, ఎస్సీ హోదా లేకుండా చేయాలని కుట్ర పన్నారని మండిపడ్డారు. దేశవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కాండ్రేగుల గంగరాజు, అమలాపురం బి.ఎస్.పి నియోజక వర్గ ఇన్చార్జ్. పొలమూరి మోహన్ బాబు, గన్నవరం నియోజకవర్గం అధ్యక్షులు తాడి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# పోషక విలువలతో మధ్యాహ్న భోజనం అందించాలి



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** విద్యార్థులకు మంచి పోషక విలువలతో కూడిన ఆహారం అందించే విధంగా మధ్యాహ్న భోజన కార్మికులు కృషి చేయాలని మండల విద్యాశాఖ అధికారి పి పుల్లయ్య అన్నారు. శనివారం సామర్లకోట జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో సామర్లకోట మండల పరిధిలోని మధ్యాహ్నం భోజనం కార్మికులకు విద్యార్థులకు అందించే ఆహారంపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ శిక్షణలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మంచి పోషక విలువలతో కూడిన ఆహారం అందించే విధంగా మెనూ తయారుచేసి, మెను ప్రకారం విద్యార్థులకు ఆహార అందించాలన్నారు విద్యార్థులకు అందించే భోజనంలో పోషక విలువలు ఉండే విధంగా చూడాలని, ప్రతి విద్యార్థికి ప్రోటీన్ ఆహారం అందే విధంగా చూడాలన్నారు. వంట నిర్వహించే ప్రాంతం పరిశుభ్రంగా ఉండాలని, ఆహారం తయారు చేసే మధ్యాహ్న భోజన కార్మికులు పరిశుభ్రత పాటిస్తూ గ్లౌజులు ధరించి భోజనం వడ్డించాలని సూచించారు. భోజనం తయారు చేసే ప్రాంతంలో పరిశుభ్రతతో పాటుగా కూరగాయలు తాజాగా ఉండాలని, వంటనూనె క్వాలిటీ కలిగి ఉండాలని, వంట సామాగ్రి పరిశుభ్రమైన ప్రదేశంలో వంట నిర్వహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు మంచి ఆహారం అందించడానికి విటమిన్లు, ప్రోటీన్ కలిగిన ఆహారం అందించడం ద్వారా విద్యార్థులు బలంగా ఉండేందుకు కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వం నిర్దేశిం చిన మెనూ ప్రకారం వంట తయారు చేయాలని, ప్రతి ఆహారం మంచి రుచి కలిగి ఉండే విధంగా చూడాలని, భోజనం తయారీ విషయంలో నాణ్యత లేకపోతే సదరు మధ్యాహ్న భోజన కార్మికులపై చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఏ పాఠశాలలో నాసిరకం భోజనం వండితే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. మండల విద్యా శాఖ అధికారి 1 ఎన్ లక్ష్మి తులసి మాట్లాడుతూ అందించే భోజనం నాణ్యత విషయంలో ఎవరైనా నిర్లక్ష్మహిస్తే వారిని తొలగిస్తామని హెచ్చరించారు. ఈ శిక్షణలో ఆయా పాఠశాలకు సంబంధించిన మధ్యాహ్నం భోజనం కార్మికులు పాల్గొన్నారు.

# కన్నబాబు హయాంలో రైతులకు అన్యాయం : కూటమి నేతల విమర్శలు



**కరప, (రాజధాని వార్తలు):** మాజీ మంత్రి కురసాల కన్నబాబు హయాంలో రైతులకు, స్థానిక సంస్థలకు తీవ్ర అన్యాయం జరిగిందని కూటమి నాయకులు ఆరోపించారు. గత వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో జరిగిన వైఫల్యాలపై ఎక్కడైనా బహిరంగ చర్చకు సిద్ధమని వారు సవాల్ విసిరారు. శనివారం కరప మండలం నడకుదురు మార్కెట్ యార్డ్ కార్యాలయంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ ముద్రగడ రమేష్ ఆధ్వర్యంలో జనసేన, కూటమి నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ శాఖ మంత్రిగా పనిచేసిన కన్నబాబు రైతుల కోసం గణనీయమైన పనులు చేయలేదని విమర్శించారు. ఎరువుల కొరతపై ఆందోళన చేసిన రైతులపై లాఠీచార్జీలు చేయించి, అక్రమ కేసులు నమోదు చేశారని ఆరోపించారు. ఐదేళ్ల పాలనలో కనీసం ఒక పుంత రోడ్డు కూడా వేయలేని నాయకులు ప్రస్తుతం రోడ్ల అభివృద్ధిపై మాట్లాడటం హాస్యాస్పదమని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో మద్యం, ఇసుక మాఫియాలకు ప్రోత్సాహం లభించిందని, పంచా యతీ నిధులు దారి మళ్లించడంతో స్థానిక సంస్థలు నిర్వీర్యమయ్యాయని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే రికార్డు స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు నేతలు తెలిపారు. 'అన్నదాత సుఖీభవ' పథకం ద్వారా రైతులకు ఏటా రూ.20 వేల ఆర్థిక సహాయం అందిస్తున్నామని, డ్రోన్లు, చిన్న ట్రాక్టర్ల కొనుగోలుకు రూ.73 లక్షల సబ్సిడీ మంజూరు చేసినట్లు వెల్లడించారు. కరప సొసైటీ లైసెన్స్ పునరుద్ధరణతో పాటు రూ.55.04 కోట్ల సీఎంఆర్ నిధులను 24 గంటల్లో రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. నీటి సంఘాల లస్కర్ల వేతనాలను రూ.16,650కు పెంచామని, ఇసుక ధరలను తగ్గించి నిర్మాణ రంగానికి ఊతమిచ్చామని పేర్కొన్నారు. పెన్షన్ల పెంపు, 'తల్లికి వందనం' పథకం అమలు, కరప మండలంలో 317 కొత్త రేషన్ కార్డుల పంపిణీ వంటి సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఎమ్మెల్యే పంతం నానాజీ ఆధ్వర్యంలో మండలంలో రూ.2 కోట్లతో బీటీ రోడ్లు, రూ.25.44 కోట్లతో జల్ జీవన్ మిషన్ పనులు, రూ.2.63 కోట్లతో విలేజ్ హెల్త్ క్లినిక్‌ల ఏర్పాటుతో పాటు మొత్తం రూ.419 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. నడకుదురులో రూ.2.20 కోట్లతో సీసీ రోడ్లు, రూ.30 లక్షలతో వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే ఎన్నికల హామీల్లో 90 శాతం అమలు చేశామని, ప్రతిపక్షాలు అసత్య ప్రచారాలు మానుకోవాలని కూటమి నాయకులు సూచించారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు బండారు మురళి, డి.సీ చైర్మన్ పుణ్యమంతుల గంగా సత్యనా రాయణ (పి జి), కరప సొసైటీ చైర్మన్ సైనివరపు భవాని శంకర్, పెనుగుదురు సొసైటీ చైర్మన్ రెడ్డిపల్లి నారాయణరావు, వాకాడ సొసైటీ చైర్మన్ దూడల నారాయుడు, ఆత్మ చైర్మన్ గొల్లపల్లి చంద్రశేఖర్, భోగిరెడ్డి కొండబాబు, తుమ్మలపల్లి మాచవరావు, నీటి సంఘ అధ్యక్షులు జోకా అప్పలరాజు, తుమ్మలపల్లి గోవిందు, మెండు గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# కల్ట్ క్లాసిక్ డైరెక్టర్.. మళ్లీ ట్రాక్ ఎక్కినట్లేనా?




బాలీవుడ్‌లో ఒకప్పుడు కొత్త స్టైల్ సినిమాలకు పెట్టింది పేరైన డైరెక్టర్ అనురాగ్ కశ్యప్.. గత కొన్నేళ్లుగా మాత్రం దర్శకుడిగా తన ఎఫెక్ట్‌ను చూపలేకపోయారు. వరుస ఫ్లాపులు, వివాదాలు, నటుడిగా బిజీ కావడం వంటి కారణాలతో ఆయన దర్శకత్వం కాస్త వెనుకబడింది. అయితే ఇప్పుడు బందర్ సినిమాతో మళ్లీ తన పాత ఫామ్‌ను గుర్తు చేసినట్లు కనిపిస్తున్నారు. అందుకే ప్రస్తుతం అనురాగ్ మళ్లీ ట్రాక్ ఎక్కినట్లేనా? అనే చర్చ నెట్టింట మొదలైంది. ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో అనురాగ్ కశ్యప్‌కు ప్రత్యేక స్థానం ఉంది. బ్లాక్ ఫ్రైడే, దేవ్.డి, గ్యాంగ్స్ ఆఫ్ వస్సేపూర్,అగ్లీ, రామన్ రాఘవ్ 2.0 వంటి చిత్రాలతో ఆయన కల్ట్ దర్శకుడిగా పేరు తెచ్చుకున్నారు. ముఖ్యంగా రియల్ స్టోరీస్, సోషల్ ఎలిమెంట్స్‌ను ధైర్యంగా చూపించే శైలి ఆయనకు గుర్తింపు తీసుకొచ్చింది. అయితే గత కొంతకాలంగా ఆయన దర్శకత్వంలో వచ్చిన సినిమాలు పెద్దగా ప్రభావం చూపకపోవడంతో పాటు, ఆయన ఎక్కువగా నటుడిగా కనిపించారు. ఇలాంటి సమయంలో బాబీ డియోల్ లీడ్ రోల్‌లో తెరకెక్కించిన బందర్ సినిమాతో అనురాగ్ మరోసారి వార్తల్లో నిలిచారు. జూన్ 5న విడుదలైన ఆ చిత్రానికి విమర్శకుల నుంచి మంచి రెస్పాన్స్ వస్తోంది. కథ చెప్పిన విధానం, భావోద్వేగాలను చూపించిన తీరు, రోల్స్ డిజైన్ చేసిన విధానం ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. అనురాగ్ కశ్యప్ సినిమాలంటే రియాలిటీకి దగ్గరగా ఉండే కథనాలు గుర్తుకొస్తాయి. బందర్‌లో కూడా అదే అంశం ప్రధాన బలంగా నిలిచింది. సమాజానికి సంబంధించిన సెన్సిటివ్ ఇష్యూను ఎలాంటి కమర్షియల్ హంగులు లేకుండా చూపించడం సినిమాకు ప్లస్‌గా మారింది. కథలోని ఎమోషన్స్ ప్రేక్షకులను ఆలోచింపజేసేలా ఉన్నాయని టాక్ వినిపిస్తోంది. ఇక క్యాస్టింగ్ యాక్టింగ్ కూడా సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. బాబీ డియోల్ తన కెరీర్‌లో మరో స్ట్రాంగ్ రోల్ పోషించారని ప్రశంసలు దక్కుతున్నాయి. అలాగే సన్యా మల్హోత్రా, సప్నా పబ్బి, సబా ఆజాద్, ఇంద్రజిత్ సుకుమారన్, రాజ్ బి.శెట్టి తదితరులు తమ పాత్రలకు పూర్తి న్యాయం చేశారని రివ్యూస్ చెబుతున్నాయి. నేచురల్ యాక్టింగ్ కథను మరింత స్ట్రాంగ్‌గా మార్చిందని టాక్ వినిపిస్తోంది. సినిమాకు భారీ రేంజ్‌లో ప్రమోషన్స్‌లో నిర్వహించకపోవడం కూడా ఆసక్తికర అంశంగా మారింది. సాధారణంగా బాలీవుడ్‌లో భారీ ప్రమోషన్లతో సినిమాలు విడుదలవుతున్న వేళ బందర్ మాత్రం కంటెంట్ పైనే ఆధారపడింది. తొలిరోజు నుంచే వచ్చిన పాజిటివ్ మౌత్ టాక్ కారణంగా రెండో రోజు నుంచి ప్రేక్షకుల ఆసక్తి పెరిగినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం బాలీవుడ్‌లో కంటెంట్ బేస్డ్ చిత్రాలకు ఇంకా ఆదరణ ఉందని బందర్ మరోసారి నిరూపించింది. ముఖ్యంగా స్టార్ హంగామా కంటే కంటెంట్ ఉంటే ప్రేక్షకులు థియేటర్లకు వస్తారనే విషయాన్ని ఆ సినిమా చూపించింది. ఏదేమైనా ఎన్నో కల్ట్ క్లాసిక్ చిత్రాలను అందించిన అనురాగ్ కశ్యప్, బందర్‌తో మళ్లీ తన డైరెక్షన్ టాలెంట్ ను చూపించినట్లు కనిపిస్తున్నారు. ఆ మూవీ బాక్సాఫీస్ వద్ద కూడా మంచి రిజల్ట్ సాధిస్తే, ఆయన కెరీర్‌లో మరో టర్నింగ్ పాయింట్‌గా నిలిచే ఛాన్స్ ఉంది.

# 30 ఏజ్‌లో అందుకు పనికిరానని నిజాయితీగా ఒప్పుకున్న నటి!



గ్లామర్ ప్రపంచంలో ఉంటూ నిరంతరం వార్తల్లో నిలిచే కథానాయికలు సోషల్ మీడియా వేదికగా అభిమానులకు దగ్గరగా ఉండటం సహజం. అయితే బాలీవుడ్ – టాలీవుడ్‌లలో తనదైన ముద్ర వేసిన నటి తాప్సీ పన్ను మాత్రం ఇందుకు భిన్నమైన నిర్ణయం తీసుకున్నారు. గత కొంతకాలంగా ఈ బ్యూటీ సోషల్ మీడియా వేదికలకు, ముఖ్యంగా ఎక్స్ (ట్విట్టర్) ఖాతాకు పూర్తిగా దూరంగా ఉంటున్నారు. నిరంతర ట్రోలింగ్, ప్రతికూల వాతావరణం, అనవసరపు వివాదాల వల్ల కలిగే మానసిక ఒత్తిడి కంటే తన మనశ్శాంతి అత్యంత విలువైనదని భావించడం వల్లే తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు తాప్సీ ఇటీవల వెల్లడించారు. నెగెటివిటీకి దూరంగా ఉంటూ.. తన వ్యక్తిగత జీవితాన్ని.. ప్రశాంతతను కాపాడుకోవడానికే ప్రస్తుతం ప్రాధాన్యతనిస్తున్నారట. తాప్సీ తన కెరీర్ ఆరంభంలో టాలీవుడ్‌లో వరుసగా గ్లామరస్ పాత్రలు చేస్తూ గుర్తింపు తెచ్చుకున్న సంగతి తెలిసిందే. అయితే ప్రస్తుతం తెలుగు చిత్ర పరిశ్రమలో తనకు అటువంటి కమర్షియల్, గ్లామరస్ పాత్రలు చేసే అవకాశాలు రావడం లేదు. దీనికి ప్రధాన కారణం ఈ భామ బాలీవుడ్‌కు మారిన తర్వాత ఎంచుకున్న కథలేనని పరిశ్రమ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. పింక్, బాద్లా, థప్పడ్ వంటి సినిమాలతో తాప్సీ ఒక పవర్‌ఫుల్ పెర్ఫార్మర్‌గా, నటనకు ప్రాధాన్యమున్న పాత్రలకే కేరాఫ్ అడ్రస్‌గా మారిపోయారు. ఈ బలమైన ఇమేజ్ కారణంగా టాలీవుడ్ మేకర్స్ కేవలం పాటలు, కొన్ని సీన్లకే పరిమితమయ్యే రెగ్యులర్ గ్లామర్ పాత్రల కోసం తనను సంప్రదించడానికి వెనుకాడటం.. పైగా టాలీవుడ్‌లో కొత్త తరం నటీమణుల పోటీ పెరగడం కూడా దీనికి తోడైంది. ఇటీవల బ్యాడ్మింటన్ కోచ్ మథియాస్ బోను వివాహం చేసుకున్న తాప్సీ పెళ్లి తర్వాత తన కెరీర్ ప్లానింగ్‌ను మరింత స్పష్టంగా మార్చుకున్నారు. సాధారణంగా హీరోయిన్లు పెళ్లయ్యాక క్యారెక్టర్ రోల్స్ వైపు మొగ్గు చూపుతారనే అంచనాలను తిప్పికొడుతూ.. తాప్సీ కేవలం సోలో లీడ్ లేదా నాయికా ప్రధాన పాత్రలకే తొలి ప్రాధాన్యత ఇస్తున్నారు. కథను తన భుజాలపై నడిపించగల సత్తా ఉన్న పాత్రలనే ఎంచుకుంటున్నారు. ఒక నటిగా తనకున్న మార్కెట్ వాల్యూను... నటనలోని వైవిధ్యాన్ని కాపాడుకుంటూ.. కేవలం కథానాయకుడి వెనుక నిలబడే పాత్రల కంటే కథకు మూలస్తంభంగా నిలిచే క్యారెక్టర్లనే పెళ్లి తర్వాత ఓకే చెబుతోంది. ఈ క్రమంలోనే తాప్సీ నటిస్తున్న లేటెస్ట్ లేడీ ఓరియెంటెడ్ ప్రాజెక్ట్ గాంధారి ప్రస్తుతం చిత్ర పరిశ్రమలో, ప్రేక్షకులలో ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ సినిమా ఒక పవర్‌ఫుల్ యాక్షన్ అండ్ ఎమోషనల్ డ్రామాగా తెరకెక్కుతోంది. కథాంశం ప్రకారం ఇందులో తాప్సీ ఒక అంకితభావం గల తల్లి పాత్రలో కనిపిస్తారని.. తన బిడ్డను రక్షించుకోవడానికి ఒక తల్లి ఎంతటి పోరాటానికైనా సిద్ధపడుతుంది అనే పాయింట్‌తో ఈ చిత్రం రూపుదిద్దుకుంటోందని సమాచారం.

నెట్‌ఫ్లిక్స్ వేదికగా రానున్న ఈ చిత్రం తాప్సీ కెరీర్‌లో మరో విభిన్నమైన, యాక్షన్ ఓరియెంటెడ్ సోలో హిట్ అవుతుందని చిత్ర యూనిట్ భావిస్తోంది. సోషల్ మీడియా నుంచి విరామం తీసుకోవడంతో లభించిన మానసిక ప్రశాంతతను తాప్సీ తన వృత్తిగత జీవితంపై సానుకూలంగా మళ్లించినట్లు స్పష్టమవుతోంది. పరిశ్రమలో గ్లామర్ పాత్రలకు దూరమైనా తనకంటూ ఒక ప్రత్యేకమైన బ్రాండ్ ఇమేజ్‌ను క్రియేట్ చేసుకున్నారామె. పెళ్లి తర్వాత కూడా ఎలాంటి బ్రేక్ తీసుకోకుండా గాంధారి వంటి వైవిధ్యమైన నాయికా ప్రధాన చిత్రాలతో దూసుకుపోతూ..నేటితరం కథానాయికలకు తాప్సీ ఒక కొత్త మార్గదర్శిగా నిలుస్తున్నారు.

**హీరోల విషయంలో అలా జరగదు:**

తాప్సీ రొమాంటిక్ జానర్లలో నటించకపోవడానికి వయసు అడ్డంకి అని అంగీకరించడం కొసమెరుపు. 20లలో కెరీర్ ప్రారంభిస్తే, ఇప్పుడు 30 వచ్చేసింది. ఈ ఏజ్‌లో రొమాంటిక్ కామెడీలు చేయడం సరికాదని అభిప్రాయపడింది. అయితే హీరోల విషయంలో ఇది వర్తించదని కూడా పేర్కొంది. దీనిని బట్టి ఏజ్డ్ హీరోయిన్లను రొమాంటిక్ జానర్ సినిమాలకు హీరోలు ఎంపిక చేయరని అర్థం చేసుకోవచ్చు. పెరుగుతున్న కాంపిటీషన్ వల్లే తాప్సీలాంటి వారికి అవకాశం లేదు!

# రూట్ మార్చిన సీనియర్లు వయసుకు తగ్గ పాత్రలకే జై!



టాలీవుడ్‌లో ఒకప్పుడు సీనియర్ హీరోలు అంటే కమర్షియల్ ఫార్ములా చిత్రాలకే పరిమితం అయ్యేవారు. వయసు పెరుగుతున్నా తెరపై తాము ఇంకా కుర్రాళ్లమే అని నిరూపించుకోవడానికి యంగ్ హీరోయిన్లతో డ్యూయెట్లు పాడటం.. రొటీన్ ఫైట్లతోనే కనిపించేవారు. అయితే మారుతున్న కాలంతో పాటు ప్రేక్షకుల అభిరుచుల్లోనూ మార్పు వచ్చింది. ఇది గమనించిన పరిశ్రమలోని సీనియర్ స్టార్ హీరోలు తమ ఆలోచనా విధానాన్ని పూర్తిగా మార్చుకుంటున్నారు. రొటీన్ మాస్ మసాలా పాత్రల కంటే వయసుకు – ఇమేజ్‌కు సరిపోయే విభిన్నమైన, ప్రయోగాత్మకమైన కథల వైపు అడుగులు వేస్తున్నారు. మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం బాబీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రంలో ఒక టీనేజ్ అమ్మాయికి తండ్రిగా నటిస్తుండటం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. హీరో కేంద్రంగా సాగే కథలనే కాకుండా బలమైన భావోద్వేగాలు ఉన్న ఇలాంటి పాత్రలను ఒప్పుకుంటూ మెగాస్టార్ తనలోని పరిణతి చెందిన నటుడిని ప్రేక్షకులకు పరిచయం చేస్తున్నారు. అలాగే విక్టరీ వెంకటేష్ వయసుకు తగ్గ పాత్రలు చేయడంలో ఎప్పుడూ ముందుంటారు. కథలో దమ్ముంటే చాలు క్రేజీ మల్టీస్టారర్ సినిమాలు చేయడానికి.. తోటి హీరోల చిత్రాల్లో ప్రత్యేక పాత్రలు పోషించడానికి ఆయన వెనుకాడరు. గతంలోనే చిరంజీవి చిత్రంలో చిన్న అతిథి పాత్రలో మెరిసిన వెంకటేష్.. ప్రస్తుతం కళ్యాణ్ రామ్‌తో కలిసి భారీ మల్టీస్టారర్ ప్రాజెక్టులో నటిస్తున్నారు. స్టార్ ఇమేజ్ పక్కన పెట్టి కథకు ప్రాధాన్యత ఇవ్వడం ఎలాగో వెంకటేష్ తన కెరీర్ ప్లానింగ్‌తో నిరూపిస్తున్నారు. కింగ్ నాగార్జున సరికొత్త వర్సిటాలిటీని చూపిస్తూ దూసుకుపోతున్నారు. గత ఏడాది రజనీకాంత్ కూలీ సినిమాలో పవర్‌ఫుల్ విలన్‌గా నటించి అందరినీ ఆశ్చర్యపరిచారు. అంతకు ముందు ధనుష్‌తో కలిసి కుబేర చిత్రంలో నటనకు ప్రాధాన్యమున్న పాత్రను పోషించారు. కథ డిమాండ్ చేస్తే నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలు చేయడానికి కూడా తాను సిద్ధమేనని నాగ్ నిరూపించారు. ఇదే ఊపులో నాగ్ ప్రతిష్టాత్మక 100వ సినిమాలో సైతం వయసుకు తగ్గ, హుందాగా ఉండే పాత్రలోనే కనిపించనున్నట్లు సమాచారం. ఈ ట్రెండ్ తెలుగు పరిశ్రమకే పరిమితం కాలేదు. మిగిలిన సౌత్ ఇండస్ట్రీలలోనూ ఇది బలంగా కనిపిస్తోంది. కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ వరుసగా సపోర్టింగ్ రోల్స్ చేస్తున్నారు. తాజాగా రిలీజ్ అయిన పెద్ది చిత్రంలో సందడి చేయగా అభిషన్ జీవన్ అనే సినిమాలో హీరో తండ్రి పాత్రకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. మాలీవుడ్ లెజెండ్ మోహన్‌లాల్ తెలుగులో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న మెగా 158 ప్రాజెక్టులో భాగం కావడం తెలిసిందే. అలాగే లోక నాయకుడు కమల్ హాసన్ కల్కి చిత్రంలో సుప్రీం యాస్కిన్‌గా నెగెటివ్ రోల్‌లో అలరించడం తెలిసిందే . ఇలా సీనియర్ హీరోలు తీసుకుంటున్న కొత్త నిర్ణయాలు అటు చిత్ర పరిశ్రమకు.. ఇటు వారి వ్యక్తిగత కెరీర్‌కు ఎంతో మేలు చేస్తోంది. హీరోల వయసును దాచిపెట్టి బలవంతంగా కమర్షియల్ కథలు రాయాల్సిన అవసరం దర్శకులకు తప్పుతుంది. దీంతో వినూత్న కథలు పుట్టుకొస్తున్నాయి.

# సమంత, సాయి పల్లవి కలిస్తే.. ఒక్క రిప్లై తోనే ఫుల్ హైప్!





స్టార్ హీరోయిన్లు సమంత, సాయి పల్లవి కలిసి ఒక సినిమాలో నటిస్తే ఎలా ఉంటుంది? ప్రస్తుతం సోషల్ మీడియాలో ఇదే విషయం హాట్ టాపిక్‌గా మారింది. దీనికి కారణం మా ఇంటి బంగారం సినిమా ప్రమోషన్స్ సందర్భంగా జరిగిన ఓ ఇంట్రెస్టింగ్ ఇన్సిడెంట్. సామ్ లీడ్ రోల్‌లో నటించి నిర్మించిన మా ఇంటి బంగారం జూన్ 19న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీంతో మూవీ టీమ్ ప్రమోషన్స్‌ను ఇప్పటికే స్టార్ట్ చేసింది. అయితే ప్రమోషన్స్‌లో భాగంగా సమంత రీసెంట్‌గా ఓ వీడియోను షేర్ చేశారు. అందులో సినిమా కథ గురించి మాట్లాడుతూ.. అసలు మా ఇంటి బంగారం స్టోరీ మొదట సాయి పల్లవిని దృష్టిలో పెట్టుకుని రాశారని చెప్పారు. దర్శకురాలు నందినీ రెడ్డి కూడా ముందుగా సాయి పల్లవితో ఆ ప్రాజెక్ట్ చేయాలని భావించారట. కానీ ఆ సమయంలో సాయి పల్లవి వరుస సినిమాలతో బిజీగా ఉండటంతో రిజెక్ట్ చేశారని సమంత తెలిపారు. ఆ తర్వాత కథలో కొన్ని మార్పులు చేసి తనకు తగ్గట్టు రూపొందించారని చెప్పారు. "ఈ సినిమాను నేను సెలెక్ట్ చేసుకోలేదు.. సినిమానే నన్ను ఎంపిక చేసుకుంది' అంటూ సామ్ చేసిన కామెంట్స్ ఫ్యాన్స్‌ను ఆకట్టుకున్నాయి. అదే వీడియోను చూసిన సాయి పల్లవి వెంటనే రెస్పాండ్ అయ్యారు. సమంత ఇన్ స్టా స్టోరీని షేర్ చేస్తూ.. 'ఈ సినిమా సమంత చేయాల్సినదే. ఆమెకే బాగా సరిపోతుంది. సమంతకు, నందినీ రెడ్డికి నా విషెస్" అంటూ రాసుకొచ్చారు. అయితే ఆమె పోస్ట్ చివర్లో 'అవును.. త్వరలో' అంటూ ఇచ్చిన చిన్న మెసేజ్ ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఆ ఒక్క మాటతో కొత్త చర్చ మొదలైంది. సమంత, సాయి పల్లవి కలిసి ఏదైనా కొత్త సినిమా చేయబోతున్నారా? లేక మరో ప్రాజెక్ట్ గురించి ఇద్దరూ ఇప్పటికే మాట్లాడుకున్నారా? అనే ప్రశ్నలు అభిమానుల్లో మొదలయ్యాయి. దీనిపై ఇద్దరూ ఎలాంటి క్లారిటీ ఇవ్వకపోయినా సోషల్ మీడియాలో ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. నిజానికి సమంత, సాయి పల్లవి ఇద్దరూ యాక్టింగ్‌కు స్కోప్ ఉన్న పాత్రలను ఎంచుకుంటారు. కమర్షియల్ సినిమాలతో పాటు కథకు ఇంపార్టెన్స్ ఉన్న చిత్రాల్లో కూడా తమదైన ముద్ర వేశారు. అందుకే వీరిద్దరూ కలిసి నటిస్తే బ్లాక్ బస్టర్ హిట్ మూవీ పక్కా అంటున్నారు సినీ ప్రియులు. మరోవైపు సమంత నిర్మాణ సంస్థ ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ కూడా ఉమెన్ ఓరియెంటెడ్ స్టోరీలపై ఎక్కువ ఫోకస్ పెడుతోంది. దీంతో ఫ్యూచర్‌లో సాయి పల్లవితో కలిసి ఏదైనా సినిమా చేసే అవకాశం ఉందా అనే చర్చ కూడా సాగుతోంది. ప్రస్తుతం అయితే దీనిపై అఫీషియల్ అనౌన్స్మెంట్ ఏదీ లేదు. కానీ సాయి పల్లవి చేసిన చిన్న కామెంట్ మాత్రం పెద్ద చర్చకు కారణమైంది. ఫుల్ హైప్ కూడా క్రియేట్ చేసింది. ఒకవేళ ఫ్యూచర్లో సమంత, సాయి పల్లవి కలిసి స్క్రీన్‌పై కనిపిస్తే.. అది స్పెషల్ కాంబినేషన్ అవుతుందనడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు.

# ఇన్-సర్వీస్ టీచర్స్‌కి ప్రత్యేక టెట్ నిర్వహించాలి

## - ఎస్.జి.టి.ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రరావు



**గజపతినగరం, (రాజధాని వార్తలు):** రెగ్యులర్‌గా నిర్వహించే టెట్ కాకుండా సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులకి ప్రత్యేక టెట్ నిర్వహించాలని సెకండరీ గ్రేడ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. చంద్రరావు ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష రాయడం తప్పనిసరి అయినందున ఇన్-సర్వీస్ ఉపాధ్యాయులకు ప్రత్యేక టెట్ పరీక్షను నిర్వహించాలని కోరుతున్నట్లు చంద్రరావు అన్నారు. ఇప్పటికే 50 సంవత్సరాల వయస్సులో ఉన్న ఉపాధ్యాయులు ఆన్లైన్‌లో సీబీటి విధానంలో పరీక్ష రాయలేరని, కావున టెట్ అర్హత మార్కులను తగ్గించి పరీక్షను ఆఫ్‌లైన్ విధానంలో, సంవత్సరానికి రెండు సార్లు ప్రత్యేక టెట్ నిర్వహించాలని, ఈ నిర్ణయం వల్ల వేలాది ఇన్-సర్వీస్ ఉపాధ్యాయులు తమ వృత్తి పరమైన అర్హతలను మెరుగుపరుచుకునేందుకు అవకాశం లభిస్తుంది అని చంద్రరావు ప్రభుత్వానికి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేసారు.

# పూర్వ ప్రాథమిక విద్యకు అనువైనవి అంగన్వాడీ కేంద్రాలు





**గజపతినగరం, (రాజధాని వార్తలు):** పూర్వ ప్రాథమిక విద్యకు అంగన్వాడీ కేంద్రాలు ఎంతో అనువైనవని అంగన్వాడీ కార్యకర్తలు అన్నారు.. గజపతినగరం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఎస్.లింగాల వలస సెక్టార్‌లో జిన్నాం-1, ఎస్.ఎల్.వలస, కెంగువ -1, 2 అంగన్వాడీ కేంద్రాల్లో శుక్రవారం "అంగన్వాడీ పిలుస్తోంది" కార్యక్రమాన్ని అంగన్వాడీ కార్యకర్తలు నిర్వహించారు. పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించడం ద్వారా వారి పూర్వ ప్రాథమిక విద్యాభ్యాసానికి శ్రీకారం చుట్టడమే అని అంగన్వాడీలు అన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు బంకపల్లి లక్ష్మి,బొత్స పైడిరాజు, పునపురెడ్డి జయ, టి.జానకి గ్రామాల్లో అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ అవగాహన ర్యాలీలో ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో ఎస్ ఐ ఆర్ పై అవగాహన కల్పించాలి

## - ఓటు నమోదు, మార్పులు చేర్పులపై బిఎల్‌వోలు చైతన్యవంతంగా ఉండాలి : గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్




**గూడూరు, (రాజధాని వార్తలు):** గూడూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బూత్ లెవల్ ఇన్చార్జిలతో ఎమ్మెల్యే సునీల్ కుమార్ ఆధ్వర్యంలో స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్‌ఐ ఆర్) పై పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. బూతుల వారీగా గతంలో ఉన్న ఓటర్లు, నూతన ఓటర్లు చేర్పులు మార్పులు గురించి చర్చించారు. జూన్ 15 నుండి జూలై 15 వరకు జరిగే ఓటర్ వెరిఫికేషన్ మార్పులు చేరుకులను బిఎల్‌ఓతో కలిసి నమోదు చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సమా వేశంలో గూడూరు పట్టణ మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాసులు, వెంకటేశ్వరరాజు, రాష్ట్ర పార్టీ నాయకులు భాస్కర్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్‌ఆర్‌ఆర్ ఎందుకు ఆగుతోంది.. కిషన్‌రెడ్డి సమాధానం చెప్పాలి : సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, (రాజధాని వార్తలు):** మహిళల ఆశీర్వాదంతోనే ఈ స్థాయికి ఎదిగానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కొడంగల్‌లో ఓడినా తనను మల్కాజ్‌గిరి ఎంపీగా గెలిపించారని ప్రస్తావించారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గం అంటే మినీ భారత్ అని అభివర్ణించారు. ఆదివారం ఉప్పల్ భగాయత్ లే అవుట్‌లో రూ.1511 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహ, ప్రభుత్వ సలహా దారు వి.హనుమంతరావు, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్, ఎమ్మెల్యేలు బండారి లక్ష్మారెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, గణేశ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు.

**హైదరాబాద్ ఇంటర్నేషనల్ సిటీగా మారుతుంది..**

కేసీఆర్ హయాంలో సహకారం అందించకపోవడంతో మల్కాజ్‌గిరి ఎంపీగా.. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయలేకపోయానని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇప్పుడు సీఎంగా మల్కాజ్‌గిరి అభివృద్ధిపై దృష్టిపెట్టానని చెప్పుకొచ్చారు. అంతర్జాతీయ స్థాయిలో మౌలిక వసతులు కల్పిస్తే.. హైదరాబాద్ ఇంటర్నేషనల్ సిటీగా మారుతుందని తెలిపారు. ఓఆర్‌ఆర్ లోపల రూ.1.30 కోట్ల జనాభా ఉందని చెప్పారు. పరిపాలనా సౌలభ్యం కోసమే మూడు కార్పొరేషన్లు ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఎన్నికల్లో లబ్ధి కోసమే మూడు మున్సిపల్ కార్పొరేషన్లు ఏర్పాటు చేశామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

**మూసీ మురికివల్లే ఉప్పల్ విలువ పడిపోయింది..**

హైదరాబాద్‌లో పరిపాలనా వికేంద్రీకరణ జరగాలని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఎన్నికలప్పుడే రాజకీయాలు.. ఇప్పుడు అభివృద్ధిపైనే దృష్టి పెడతామని స్పష్టం చేశారు. ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్‌కు బండారు రాజిరెడ్డి పేరు పెట్టామని ప్రస్తావించారు.




పార్టీలు చూస్తే ఆ రకమైన నిర్ణయం తీసుకునేవాళ్లమా..? అని ప్రశ్నించారు. గుజరాత్‌లో సబర్మతి రివర్‌ఫ్రంట్ కట్టుకున్నారని చెప్పుకొచ్చారు. తాము మూసీ ప్రక్షాళన చేసుకుంటామంటే అడ్డు పడుతున్నారని ధ్వజమెత్తారు. మూసీ మురికివల్లే ఉప్పల్ విలువ పడిపోయిందని తెలిపారు. మూసీ కాలుష్యం నల్గొండ ప్రజలను కాటేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మూసీ ప్రక్షాళనకు అనుమతులు తీసుకొస్తారా?, లేదా? అని నిలదీశారు.

**మెట్రో విస్తరణ జరగాలా? వద్దా?..**

భాగ్యనగరంలో మెట్రో విస్తరణ జరగాలా..?, వద్దా..? ఆలోచించుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అన్ని అనుమతులు వచ్చాక ఇక్కడున్న కేంద్రమంత్రి ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. ఆర్‌ఆర్‌ఆర్ ఎందుకు ఆగుతోంది.. కిషన్‌రెడ్డి సమాధానం చెప్పాలని నిలదీశారు. రాష్ట్రంలో పండించిన ధాన్యం మొత్తాన్ని కొనాల్సిన.. బాధ్యత కేంద్రానికి, కిషన్‌రెడ్డికి లేదా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ నెల 15వ తేదీ తర్వాత కేంద్రంపై తమ కార్యాచరణ ఉంటుందని తెలిపారు. మాజీ మంత్రి కేటీఆర్ చెప్పినట్లుగా కిషన్‌రెడ్డి వింటారని బీజేపీ నేతలే చెబుతుంటారని విమర్శించారు. ఒక్కరోజైనా తనను వెంటబెట్టుకుని కేంద్రమంత్రులను కలిశారా..? అని ప్రశ్నించారు. అనుమతులు ఇవ్వొద్దనే మహారాష్ట్ర సీఎం.. తనను కలవకుండా తప్పించుకుని తిరుగుతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు.

# చిరస్మరణీయుడు పొట్టి శ్రీరాములు : డాక్టర్ కె వి ఎల్ రాజు




**విజయనగరం, (రాజధాని వార్తలు):** అమరజీవి పొట్టి శ్రీరాములు చిరస్మరణీయుడని ఆంధ్ర రాష్ట్రం కోసం జీవితాన్ని త్యాగం చేసిన త్యాగధనుడు అని మాన్సాస్ కరస్పాండెంట్ డాక్టర్ కె వి ఎల్ రాజు పేర్కొన్నారు. పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా చెన్నైలోని మైలాపూర్‌లో పొట్టి శ్రీరాములు బలిదానం చేసుకున్న అమరజీవి పొట్టి శ్రీరాములు స్మారక భవనంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో రూపొందించిన లోగోను ఈరోజు మాన్సాస్ కార్యాలయంలో డాక్టర్ కె వి ఎల్ రాజు ఆవిష్కరించారు. తెలుగు భాషా పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అమరజీవి పొట్టి శ్రీరాములు స్మృతి సమితి జాతీయ సమన్వయకర్త పి కన్నయ్య, సమైక్య భారతి జిల్లా అధ్యక్షులు ధవళ సర్వేశ్వరరావు, డిమ్స్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమల అనుమతులన్నీ గడువు లోపలే మంజూరు చేయాలి

## - జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి





**విజయనగరం, (రాజధాని వార్తలు):** జిల్లాలో పరిశ్రమల స్థాపనకు వచ్చిన దరఖాస్తులకు గడువులోగా అన్ని రకాల అనుమతులను మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా పరిశ్రమల ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మార్చి నెల నుండి నేటి వరకు సింగిల్ డెస్క్ పాలసీ కింద అందిన దరఖాస్తులపై సమీక్షించారు. మార్చి నుండి జూన్ వరకు 772 దరఖాస్తులు అందగా 752 దరఖారులకు ఆమోదం ఇవ్వడం జరిగిందని అన్నారు.

అన్ని దరఖాస్తులను గడువు లోగానే పరిష్కరించడం జరిగిందని, 5 దరఖాస్తులను తిరస్కరించడం జరిగిందని తెలి పారు. భూగర్భజల శాఖ వద్ద ఒక దరఖాస్తు, పి.సి.బి వద్ద 12, ఫ్యాక్టరీలు వద్ద 2 దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయన్నారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ కరుణాకర్, ఎల్.డి.ఎం, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకర సమాజ నిర్మాణానికి యోగానే మార్గం


## - మాస్టర్ ట్రైనర్లకు శిక్షణను ప్రారంభించిన జేసీ మొగిలి వెంకటేశ్వర్లు





**నెల్లూరు టౌన్, (రాజధాని వార్తలు):** శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడంతో పాటు ఒత్తిడి రహిత జీవనానికి యోగా ఎంతో ఉపకరిస్తుందని, ప్రజల దైనందిన జీవితంలో యోగాను ఒక భాగంగా మార్చడమే యోగాంధ్ర-2026 కార్యక్రమం ప్రధాన లక్ష్యమని జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు తెలిపారు. అం తర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగంగా శనివారం సాయంత్రం నెల్లూరులోని ఏసి సుబ్బారెడ్డి స్టేడియం ఇండోర్ స్టేడియంలో మాస్టర్ ట్రైనర్లకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా కేవలం ఒక వ్యాయామ ప్రక్రియ మాత్రమే కాకుండా ఆరోగ్యకరమైన జీవనశైలికి మార్గదర్శకమని అన్నారు. ప్రస్తుత కాలంలో పెరుగుతున్న మానసిక ఒత్తిడులు, జీవనశైలి సంబంధిత వ్యాధులను అధిగమించడంలో యోగా కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ప్రతి ఒక్కరూ యోగాను అలవాటు చేసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని అన్నారు. యోగ గురువుల ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న మాస్టర్ ట్రైనర్లు యోగా సాధనలో నైపుణ్యం పెంపొందించుకుని గ్రామాలు, పట్టణాల్లోని ప్రజలకు యోగా ప్రయోజనాలను విస్తృతంగా చాటాలని సూచించారు. ప్రజల్లో యోగాపై అవగాహన పెంచి ప్రతి ఇంటికీ యోగాను చేరవేయడంలో మాస్టర్ ట్రైనర్ల పాత్ర కీలకమని చెప్పారు. రెండు రోజులపాటు నిర్వహించే ఈ శిక్షణ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లందరూ రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసుకుని శిక్షణలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ విజయ్ కుమార్, ఐటిడిఎ పిఓ శ్రీనివాసరావు, ఆయుష్ అధికారి డాక్టర్ శ్రీనివాసరాజు, డిఇఓ బాలాజీ రావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సునీల్ కుమార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ఎంసీఏ విద్యార్థి శ్రావణి



**గూడూరు, (రాజధాని వార్తలు):** గూడూరు మున్సిపల్ పరిధిలోని చెన్నూరు గ్రామంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న సమయంలో మల్లి ఈశ్వరయ్య అనే తెలుగుదేశం పార్టీ కార్యకర్త హార్ట్‌ఎటాక్‌తో చనిపోయాడు. అతని రెండవ కుమార్తె మల్లి.శ్రావణి చదువు అర్ధాంతరంగా ఆగిపోయే పరిస్థితిలో రావడంతో రాష్ట్ర కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి చొరవతో గూడూరు శాసనసభ్యులు, రాష్ట్ర టిడిపి ప్రధాన కార్యదర్శి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ మంచి మనసుతో ఆ అమ్మాయిని ఎంసీఏ పూర్తిచేసేందుకు పూర్తి సహాయం అందించారు. ఆ విద్యార్థిని ఎం సి ఏ పూర్తి చేసి 8.5 పర్సెంటీతో పాస్ అయిన సందర్భంగా శనివారం ఆ విద్యార్థిని మల్లి శ్రావణి గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే సునీల్ కుమార్‌ను క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు.

# ఒక నెల - ఒక నియోజక వర్గం - నాలుగు సందర్శనలు కార్యక్రమం

## - రీ-సర్వే సమస్యలపై అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలి - నియోజకవర్గ పరిధిలోని భూ సమస్యలు, రెవెన్యూ వివాదాల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి - అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్






**అనకాపల్లి/చోడవరం, (రాజధాని వార్తలు):** నియోజకవర్గ పరిధిలోని భూ సమస్యలు, రెవెన్యూ వివాదాల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ప్రజల నుంచి వచ్చిన అర్జీలను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ స్పష్టం చేశారు. శుక్రవారం ఉదయం చోడవం నియోజకవర్గం, చోడవరం మండలం, కొత్తూరు జంక్షన్‌లో మాధవ ఫంక్షన్ హాల్‌లో ఒక నెల- ఒక నియోజక వర్గం- నాలుగు సందర్శనలు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, చోడవరం శాసనసభ్యులు కె.ఎస్.కె.ఎన్ రాజుతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విజయ క్రిష్ణన్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను శీఘ్రగతిన పరిష్కారం మరియు రెవెన్యూ శాఖలో పారదర్శకతను పెంచడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన కార్యక్రమం "ఒక నెల - ఒక నియోజకవర్గం - నాలుగు పర్యటనలు" కార్యక్రమాన్ని జిల్లాలో ఇక్కడ నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు స్పష్టం చేశారు. రీ-సర్వే ప్రక్రియలో ప్రధానంగా ల్యాండ్ రికార్డులను ప్రాపర్‌గా వెరిఫై మరియు ప్యూరిఫై చేసిన తర్వాతే రికార్డులను భద్రపరచాలన్నారు. భూమి వద్దకు వెళ్లి అక్కడ ఎవరు ఉంటే వారి పేర్లు నమోదు చేయడం సరైన పద్ధతి కాదని కలెక్టర్ తెలిపారు. జల్ జీవన్ మిషన్‌కి సంబంధించిన ఫిర్యాదులపై ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, సంబంధిత ఏ.ఈలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు క్షేత్రస్థాయికి వెళ్లి సమస్యలను క్షుణ్ణంగా అర్థం చేసుకుని, వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఎస్.జి.ఎస్ కు సంబంధించిన దరఖాస్తులను కేవలం కన్వర్ట్ చేయడం మాత్రమే కాకుండా, వాటిని త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజల నుండి వచ్చే గ్రీవెన్స్‌లను నిర్లక్ష్యం చేయకుండా నిర్ణీత గడువులోగా పరిష్కరించి, ప్రజలకు మేలు చేకూరేలా ప్రతి ఒక్క అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని కలెక్టర్ హెచ్చరించారు. వచ్చే వారం నాటికి పెండింగ్‌లో ఉన్న అన్ని సర్వీస్ డెలివరీలు పూర్తి కావాలని, ఈ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని (మానిటర్ చేయాలని) సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సరైన పత్రాలు (డాక్యుమెంట్లు) ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో తలెత్తుతున్న భూ వివాదాల సమస్యలపై కలెక్టర్ ప్రత్యేకంగా స్పందించారు. మండల స్థాయిలో జరిగే కోఆర్డినేషన్ కమిటీ సమావేశాలలో పోలీస్ అధికారులు మరియు రెవెన్యూ అధికారులు ఇరువర్గాలను కూర్చోబెట్టి మాట్లాడాలని చెప్పారు. చట్టపరంగా సాధ్యమయ్యే పరిష్కారాలను వారికి స్పష్టంగా వివరించాలని, ఒకవేళ తమ పరిష్కారం నచ్చకపోతే సివిల్ కోర్టును ఆశ్రయించి ఆర్డర్ తెచ్చుకోమని క్లారిటీగా చెప్పాలన్నారు. ప్రజా సమస్యల వేదికకు ప్రజలు ఇంత పెద్ద సంఖ్యలో రావడానికి ప్రధాన కారణం, క్షేత్రస్థాయిలో అధికారులు వారికి సమస్యలపైన సరైన అవగాహన కల్పించకపోవడమేనని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. మండల మరియు గ్రామ స్థాయి అధికారులు ప్రజలతో సరిగ్గా మాట్లాడి, సమస్యకు గల కారణాలను వివరిస్తే 90% సమస్యలు అక్కడే పరిష్కారమవుతాయని స్పష్టం చేశారు. వచ్చే వారం సమీక్షా సమయానికి, ఈ వారం అందిన దరఖాస్తులలో ఎన్ని పరిష్కరించబడ్డాయి, ఎన్ని ప్రక్రియలో (ఇన్-ప్రోసెస్) ఉన్నాయి మరియు వేటిని చట్టపరంగా చేయలేము అనే పూర్తి వివరాలతో కూడిన క్లారిటీ అధికారుల వద్ద మరియు దరఖాస్తుదారుల వద్ద ఉండాలని ఆదేశించారు. మ్యుటేషన్ వంటి సేవలకు 21 రోజుల సమయం పడుతుంది కాబట్టి, ఆయా కాలపరిమితిని దరఖాస్తుదారునికి వివరించాలన్నారు. ప్రభుత్వ సేవలు మరియు సమస్యల పరిష్కారంపై ప్రజల్లో సానుకూల దృక్పథం (పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్) కల్పించడమే లక్ష్యంగా ప్రతి అధికారి పనిచేయాలని కలెక్టర్ హెచ్చరించారు. వచ్చే శుక్రవారం నాటికి ప్రతి ఒక్క అధికారి తమ శాఖకు సంబంధించిన దరఖాస్తులపై పూర్తి స్పష్టతతో ఉండాలి. గతంలో అందిన పిటిషన్లు ఎన్ని? వాటిలో పరిష్కరించినవి ఎన్ని? ప్రస్తుతం ప్రక్రియలో ఉన్నవి ఎన్ని? తిరస్కరించినవి ఎన్ని? మరియు వాటిని ఎందుకు చేయలేకపోయాము? అనే పూర్తి వివరాలతో కూడిన రిపోర్టును సిద్ధం చేయాలి. ఒకవేళ క్షేత్రస్థాయిలో సమస్య పరిష్కారం కాకపోతే, ఆ వివరాలను జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకువస్తే, తదుపరి మార్గదర్శకాలను అందించడం జరుగుతుందని తెలిపారు. మండల మరియు జిల్లా స్థాయిలో అందిన అన్ని రకాల దరఖాస్తులను (భౌతికంగా లేదా కంప్యూటరైజ్డ్ విధానంలో వచ్చినవి) సేకరించి, సంబంధిత శాఖలకు పంపడం జరుగుతుందని అధికారులు తెలిపారు. అయితే, గతంలో మ్యాన్యువల్‌గా రశీదులు ఇచ్చి ఉన్న దరఖాస్తులను వెంటనే స్కాన్ చేసి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. దీనివల్ల అప్లికేషన్లను ట్రాక్ చేయడం సులువవుతుందని, ఈ బాధ్యతను కౌంటర్ సిబ్బంది మరియు మండల అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. ఏదో ఒక సమాధానం చెప్పి దరఖాస్తులను ముగించడం కాకుండా, సమస్యలను శాశ్వతంగా మరియు చట్టబద్ధంగా పరిష్కరించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని, అధికారులు దీనిని గమనించి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ తెలిపారు. స్థానిక శాసనసభ్యులు కేఎస్ఎన్ఎస్ రాజు మాట్లాడుతూ ఇంత పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసి, నిర్వహిస్తున్న ఈ గ్రీవెన్స్ కార్యక్రమం ద్వారా ప్రజలు ఆశించిన ఫలితాలు అందాలని, వచ్చే శుక్రవారం నాటికి కనీసం 90% ఫిర్యాదులను క్లోజ్ చేయాలని వి.ఆర్.ఓ, విలేజ్ సర్వేయర్లు, ఆర్.డబ్ల్యూ.ఎస్, పెన్షన్స్, ఎస్.జి.ఎస్ విభాగాలతో పాటు మండల టీములను కోరారు. మన జిల్లాలోనే మొట్టమొదటిసారిగా ఒక నియోజకవర్గానికి సంబంధించి ఒక నెలలో నాలుగు సార్లు (వారానికి ఒకసారి చొప్పున) ఈ విధమైన సమీక్షా సమావేశాలు నిర్వహించడం జరుగుతోందని అన్నారు. ఈ గ్రీవెన్స్ కార్యక్రమాన్ని ఇంత విజయవంతం చేసినందుకు జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ కి,డిప్యూటీ కలెక్టర్, డీఆర్ఓ, నర్సీపట్నం మరియు అనకాపల్లి డిప్యూటీ కలెక్టర్, ఆర్డీఓ అలాగే స్థానిక అధికారులందరికీ చోడవరం నియోజకవర్గ ప్రజల చోడవరం శాసనసభ్యులు తరఫున ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శౌర్య మాన్ పటేల్, డిప్యూటీ కలెక్టర్ సుబ్బలక్ష్మి, డిఆర్ఓ వై.సత్యనారాయణరావు, ఆర్డీవోలు ఆయిషా, వెంకట రమణలు వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో హాజరైనారు.

# పర్యావరణ పరిరక్షణతోనే మానవ మనుగడ సాధ్యం

## - జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున హరిత కార్యక్రమాలు చేపట్టాలని పిలుపు - చీడికాడ కేజీబీవీలో అనంత అరణ్య మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్








**అనకాపల్లి / చీడికాడ, (రాజధాని వార్తలు):** పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడం, రాబోయే తరాలకు పచ్చని, సురక్షితమైన భవిష్యత్తును అందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం చీడికాడ మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ఆవరణలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించిన 'అనంత అరణ్య మొక్కలు నాటే కార్యక్రమం'లో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో విద్యార్థినులు, అధికారులతో కలిసి కలెక్టర్ మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో మాట్లాడుతూ, పర్యావరణ స్పృహ అనేది కేవలం ఒక్క రోజుకు పరిమితం కాకూడదని, నిరంతర ప్రక్రియగా సాగాలని పిలుపునిచ్చారు. నాటే ప్రతి మొక్కను కేవలం నాటడమే కాకుండా, అది వృక్షంగా మారేంత వరకు దత్తత తీసుకుని సంరక్షించాల్సిన బాధ్యత ఉందన్నారు. కాలుష్య రహిత సమాజ స్థాపన కోసం, కార్బన్ ఉద్గారాలను తగ్గించి పర్యావరణాన్ని కాపాడటమే మన అందరి తక్షణ లక్ష్యం కావాలని స్పష్టం చేశారు. విద్యాసంస్థల్లో పచ్చదనాన్ని పెంచడం ద్వారా విద్యార్థులకు ఆహ్లాదకరమైన, రోగనిరోధక శక్తిని పెంపొందించే ఆరోగ్యకరమైన వాతావరణం లభిస్తుందని కలెక్టర్ తెలిపారు. మొక్కలు నాటడంతో పాటు భూగర్భ జలాలను, నీటి వనరులను కాపాడుకోవడం జీవకోటి మనుగడకు అత్యంత కీలకమని వివరించారు. ప్రకృతిని కాపాడుకోవడం అనేది ప్రతి పౌరుడి ప్రాథమిక కర్తవ్యమని ఉద్ఘాటించారు. "హరిత విద్యాలయం - మన గర్వం" అనే సంకల్పంతో కేజీబీవీ స్కూల్ ఆవరణను పచ్చదనంతో నింపేందుకు విద్యార్థినులు, ఉపాధ్యాయులు తీసుకుంటున్న చొరవను కలెక్టర్ అభినందించారు. పాఠశాల ఆవరణలో పలు రకాల నీడను ఇచ్చే, ఫలసాయాన్నిచ్చే మొక్కలను నాటారు. ఈ హరిత కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి, చీడికాడ మండల అధికారులు, పాఠశాల ప్రత్యేక అధికారి (ఎస్ఓ), ఉపాధ్యాయ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు కేజీబీవీ విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# మానసిక ఒత్తిడి నివారణకు క్రీడల ప్రధానం : ఎమ్మెల్యే సునీల్ కుమార్



**గూడూరు, (రాజధాని వార్తలు):** మానసిక శారీరక ఒత్తిడికి నివారణకు క్రీడల ప్రధానమని ఈ క్రమంలో క్రికెట్ పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులకు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నానని ఎమ్మెల్యే, రాష్ట్ర టిడిపి ప్రధాన కార్యదర్శి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ తెలిపారు. ఎమ్మెల్యే మిత్రబృందం ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే కప్ -2026, వాలీబాల్, హాకీ, జూనియర్ క్రికెట్, సీనియర్ క్రికెట్ క్రీడలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను శనివారం అందించారు.

# కిషోర్ వికాసంపై వేసవి శిక్షణ

**గూడూరు, (రాజధాని వార్తలు):** గూడూరు అర్బన్ ఐ సి డి ఎస్ పరిధిలోని నర్సింగరావుపేట సెక్టారు సీతమ్మ బడిలోని విలీల అంగన్వాడీ కేంద్రాల్లో సిడిపిఓ మెహబూబీ ఆదేశాల మేరకు, సూపర్వై జర్ అధ్యక్షతన కిషోర్ వికాసం వేసవి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పొగాకు మద్యం డ్రగ్స్ వినియోగం వంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ఆర్థిక నిర్వహణ అనే అంశం గురించి బాల బాలికలకు వివరించడం అయినది డబ్బును ఆదా చేసుకోవడం, అవసరాలు, భవిష్యత్తు ప్రయోజనాలపై అవ గాహన కల్పించారు. ఇంకా పిగ్గీ బ్యాంకు లేదా పొదుపు ఖాతాలను ఓపెన్ చేసుకొని వారం వారం తమ మొత్తాన్ని పొదుపు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ హైమావతి, అంగన్వాడీ కార్యకర్తలు పి సుప్రియ,




జ్యోష్ణ, రాజేశ్వరి, టి తులసి, కిశోర బాలికలు పాల్గొన్నారు.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call 9440662699, rajadhanivartalu.com

## EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

## HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యం.ఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

## MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పాస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

## REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

## NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానసందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ బి.రమేష్, మంగళగిరి 0863-999999

## RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

## COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎఫ్టానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# సర్‌తో రెండు రకాల భారతీయులు


## - సర్‌ను అడ్డుకోవాలంటే పౌర సమాజమే ఓటును పరిశీలించాలి : పరకాల ప్రభాకర్




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ఒక పథకం ప్రకారం జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్)తో దేశంలో రెండు రకాల భారతీయులు తయారవుతారని, ఒకరు ఓటు హక్కు గలవారు, రెండో వారు ఓటు హక్కు లేనివారని ప్రముఖ ఆర్థిక, రాజకీయ విశ్లేషకులు పరకాల ప్రభాకర్ ఆందోళన వ్యక్తం చేశారు. నెల్లూరు లోని శ్రీ రేబాల లక్ష్మీనరసింహా రెడ్డి స్మారక భవనంలో శనివారం ఉదయం మేలుకో ఆంధ్రప్రదేశ్ సహ సంఘాల ఆధ్వర్యంలో ఎలక్షన్ కమిషన్ పనితీరు సర్‌పై అవగాహన శిక్షణ అనే అంశంపై జరిగిన సదస్సులో ఆయన ముఖ్య వక్తగా ప్రసంగించారు. సర్ రూపంలో దేశంలో పెద్ద ప్రమాదం ముంచుకొస్తుందని, దానిని ప్రజలు తిప్పి కొట్టాల్సిన అవసరం ఉందన్నారు. సర్ ఇంతటితో ఆగిపోదని భవిష్య త్తులో మరిన్ని జరుగుతాయని తెలిపారు. ఎలక్షన్ కమిషన్ పనితీరు గతంలో బాధ్యతాయుతంగా ఉన్నదని, ఇప్పుడు సమాధానం చెప్పే పరిస్థితిలో లేదన్నారు. సర్‌ను చేయాలని ఎలక్షన్ కమిషన్ నిర్ణయిం చలేదని అంటే ఎవరు చేశారో అర్థం చేసుకోవాలన్నారు. ఎలక్షన్ కమిషన్కు గతంలో ఉత్తరాల రాసినా,మెయిల్స్ పంపినా సమాధానం వచ్చేదని అన్నారు. అంతేకాక ఎలక్షన్ కమిషన్ కార్యాలయానికెళ్లి అధికారులను కలిసే అవకాశం ఉండేదన్నారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదని, గేటు వద్ద అర్జీలు ఇచ్చుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. సర్‌తో బీహార్లో 63 లక్షలు, పశ్చిమ బెంగాల్లో 93 లక్షలు తమిళనాడులో 90 లక్షలు ఇలా ఇప్పటివరకు దేశంలో ఆరున్నర కోట్ల ఓట్లను తొలగించారని, భవిష్యత్తులో 16.5 కోట్ల నుంచి 30 కోట్ల వరకు ఓట్లను తొలగించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే జరిగితే దేశంలో రెండు రకాల భారతీయులు తయా రవుతారని తెలిపారు. ఒకరు ఓటు హక్కు ఉన్నవారు, రెండో వారు ఓటు హక్కు లేనివారని అన్నారు. ఓటు హక్కు లేని వారికి రేషన్ కార్డ్, ఆధార్ కార్డ్ తదితర సౌకర్యాలు ఏమీ ఉండబోవని చివరికి ఇల్లు కూడా ఉండని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. 16. 5 కోట్ల నుంచి 30 కోట్ల అంటే ఒక దేశం నుంచి ఒక దేశాన్ని విడగొట్టినట్టేనని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల కమిషన్ అధికారులు సర్‌తో బదిలీ అయిన, లేనివారు, చనిపోయిన, నకిలీ, విదేశీయుల ఓట్లు తీసేస్తున్నామని అంటున్నారని అన్నారు. కానీ ఆచరణలో బతికున్న వారి పేర్లు, బదిలీ కాని వారి పేర్లు తొలగిస్తున్నారని తెలిపారు. బీహార్లో తొలగించిన 63 లక్షల మంది ఓటర్లలో ఒక్క విదేశీయుడు కూడా లేడని తెలిపారు. బీహార్‌లో 20 మంది ఓటర్లు తమ ఓట్లు తొలగించారని సుప్రీంకోర్టును ఆశ్రయించారన్నారు. పశ్చిమబెంగాల్లో 30 మంది ఓటర్లు తాము చనిపోలేదని బిఎల్ఓ ఆఫీసులపై దాడి చేశారన్నారు. 60 మంది వరకు తాము ఎక్కడికి పోలేదని ఇక్కడే ఉన్నామని చెప్పారన్నారు. పశ్చిమ బెంగాల్లో మమతా బెనర్జీ నియోజకవర్గంలో 50 వేల కోట్లు, తమిళనాడులో స్టాలిన్ నియోజకవర్గంలో లక్ష ఓట్ల వరకు తొలగించారన్నారు. వాస్తవానికి ఎన్నికల కమిషన్ అధికారులు మైనారిటీలైన ముస్లింలు, క్రిస్టియన్లు, దళితులు, ఆదివాసీలు, మహిళా ఓట్లను తొలగించారని ఆందోళన వ్యక్తం చేశారు. సర్ వల్ల ఒక పార్టీ ఓడిపోవచ్చు, మరో పార్టీ గెలవచ్చని అన్నారు. కానీ సర్ కారణంగా తొలగింపునకు గురైన ఓట్ల గురించి ఎవరూ ప్రశ్నించడం లేదని, ప్రజాస్వామ్యంలో ఇది ఆందోళన కలిగించే విషయమన్నారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. ఆ బాధ్యత రాజకీయ పార్టీల నెత్తిన పెట్టకూడదని, ఎందుకంటే ఏ రాజకీయ పార్టీ కూడా అంతర్గత ప్రజాస్వామ్యం పాటించదని, అందువల్ల ప్రజాస్వామ్యాన్ని రక్షించే బాధ్యత వాటికి అప్పగించకూడదన్నారు. దేశంలో పాలకులు చేపట్టిన విధానాలు, చేపట్టని విధానాల వల్ల ప్రమాదం ముంచుకొస్తుంటే మరోవైపు ప్రజల నుంచి ఇంకో ప్రమాదం ముంచుకొస్తుందని అదే మామూలీకరణ, ఉదాసీనత అన్నారు. దేశంలో పెట్రోల్ ధరలు పెరుగుతున్నా, నిత్యావసల ధరలు పెరుగుతున్నా, ప్రపంచవ్యాప్తంగా యుద్ధాలు జరుగుతున్నా ప్రజలు మామూలే కదా అని ఉదాసీన వైఖరితో సరిపెట్టుకుంటున్నారన్నారు. మామూలీకరణ, ఉదాసీనత ఆలోచనలను పక్కనపెట్టి వాటికి వ్యతిరేకంగా మనం ఉద్యమించాలన్నారు. సర్‌ను మనం ఆపే పరిస్థితిలో లేమన్నారు. దానిని అడ్డుకోవాలంటే ఎలక్షన్ కమిషన్‌కి ఈ పౌర సమాజం ఒక ఛాలెంజ్ విసరాలన్నారు. పౌరు సమాజమే స్థానికంగా ఉండే ఓటర్లను సమావేశపరిచి ఓటరు జాబితాను తీసుకుని అందులో ఎవరు లేరు, ఎవరు చనిపోయారు, ఎవరు నకిలీ, ఎవరు బదిలీ అయ్యారు, ఎవరు విదేశీయులు అనే విషయాన్ని స్పష్టంగా పరిశీలించి ఓటరు జాబితాలో ఉన్న ఓట్లకు స్థానికంగా నివాసం ఓటర్లకు తేడాను చూపుతూ మనం సోషల్ మీడియాలో ఆ పోస్టులను పెట్టాల న్నారు. అప్పుడే సర్ తొలగించిన ఓట్లకు మనం పరిశీలించిన ఓట్లకు తేడా తెలిసి సర్ అ ప్రజాస్వామ్య నిర్ణయాలకు అడ్డుకట్టపడుతుందని తెలిపారు. ఆ రకంగా పౌర సమాజం ఎలక్షన్ కమిషన్కు ఛాలెంజ్ విసిరేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

# అగ్ని ప్రమాదంలో ధాన్యం బస్తాలు, గడ్డి వాములు దగ్ధం...రూ 2 లక్షల నష్టం





**అల్లవరం, (రాజధాని వార్తలు):** ఆరుగాలం చెమటోడ్చి రైతులు పండించిన పంట అగ్నికి ఆహుతి కావడంతో ఆ రైతులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. పంచాయితీ పారిశుద్ధ్య కార్మికుల నిర్లక్ష్యానికి చెమటోడ్చి పండించిన పంట మంట లలో కాలి బూడిదైందని విలపించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మం డలం తాడికోన పంచాయతీ పరిధిలోని జగనన్న కాలనీలో వరి మాసూళ్లు అనంతరం కళ్ళంలో ఉంచిన ధాన్యం బస్తాలు, గడ్డి వాములు శనివారం మధ్యాహ్నం అగ్ని ప్రమాదానికి గురయ్యాయి. శనివారం మధ్యాహ్నం జరిగిన అగ్ని ప్రమాదంలో దాసరి వీవీ సత్యనారాయణకు చెందిన 80 సారల ధాన్యం, గడ్డి వాము, దాసరి సత్యకు చెందిన 40 సారల ధాన్యం. బడుగు నాగార్జునకు చెందిన గడ్డి వాము కాలి బూడిదయ్యాయి. మిట్ట మధ్యాహ్నం కావడం ఎండ తీవ్రత అధికంగా ఉండటం, మరో వైపు అగ్ని కీలలు ఎగిసి పడటంతో నీళ్లతో ఆర్పేందుకు, మంటల వద్దకు వెళ్లటానికి ఎవరూ సాహసించలేకపోయారు. నిమిషాల వ్యవధిలో మంటలకు ధాన్యం బస్తాలు, గడ్డి వాములు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. పంచాయతీ చెందిన ముగ్గురు పారిశుధ్య కార్మికులు శనివారం ఉదయం కాలనీలో పేరుకుపోయిన చెత్తకు నిప్పు పెట్టారని దీంతో చెత్త నుంచి మంటలు చెలరేగి ధాన్యం బస్తాలకు, గడ్డివాములకు మంటలు చెలరేగాయని బడుగు నాగార్జున ఆరోపించారు. కాలనీలో వరి మాసూళ్ల చేసిన రోజు నుంచి బస్తాలు తీసేయమని పంచాయతీ సిబ్బంది ఒత్తిడి చేస్తున్నారని రైతులు వాపోయారు.

వేలకు వేలు పెట్టుబడి పెట్టి చెమటోడ్చి శ్రమించి పండించిన పంట మంటల్లో కాలిపోయిందని దీనికి ఎవరు బాధ్యత వహిస్తారని బాధిత రైతులు ప్రశ్నించారు. ఈ ప్రమాదం అమలాపురం ఫైర్ సిబ్బందికి సమా చారం ఇవ్వడంతో ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పి అదుపులోకి తీసు కొచ్చారు. అగ్ని ప్రమాదంలో రూ.2 లక్షల వరకు నష్టం ఉం టుందని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పారిశుధ్య సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా అగ్ని ప్రమాదం జరిగిందని పరిహా రం ఇవ్వవలస్సిందేనని బాధితులు డిమాండ్ చేశారు.

# ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ

**కరప, (రాజధాని వార్తలు):** కరప మండలం కూరాడ, చినమామిడాడ గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కూలీలకు ఎండ తీవ్రత నుంచి ఉపశమనం కల్పించేందుకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కాకినాడ రూరల్ శాసనసభ సభ్యులు పంతం నానాజీ సూచనల మేరకు కూరాడ సొసైటీ చైర్మన్ వెలుగుబంట్ల సూరినారాయణమూర్తి (సూరిబాబు), వెలుగుబంట్ల గంగాధర్ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా ఈ కార్యక్రమం కొనసాగుతోంది. వేసవి ఎండలు అధికంగా ఉండటంతో ఉపాధి కూలీలు, ప్రజలు ఇబ్బందులు పడకుండా వారికి చల్లని మజ్జిగ అందజేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సేవా కార్యక్రమాన్ని స్థానికులు అభినందించారు. ఉపాధి కూలీల సంక్షేమమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు మరింత కొనసాగిస్తామని వారు పేర్కొన్నారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan